కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 14 అక్టోబర్ 2025 16 పేజీలు



విప్లవ ఉద్యమాలలో.. స్థల మార్పిడి ఉంటుంది..

# అస్త్ర సన్యాసం ఉండదు..

**మనస్సు మార్చుకున్న వేణుగోపాల్‌కు.. సికాస కార్యదర్శి అశోక్ హితబోధ..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సమాజంలో వర్గాలు, కులవివక్ష, ఆదిపత్య దోపిడి అంతంకావాలని, సమసమాజం కోసం భారతదేశంలో వందల సంవత్సరాలుగా ప్రజలు పోరాటాలు కొనసాగిస్తున్నారు. ఈ పోరాటాలు అనేక రూపాలలో కొనసాగిస్తారు. నిరసనలు, మూతికి గుడ్డలు కట్టుకుని కావచ్చు.. నల్లజెండాలతో కావచ్చు.. గ్రామ బహిష్కరణలు కావచ్చు, దోపిడి దారులకు పనులు బంద్ చేయడం కావచ్చు.. కార్మికులు ఉత్పత్తిని 10లో

## డమ్మీ క్రిప్టో కరెన్సీ పేరుతో

# దందా..





## వెలుగు చూస్తున్న మోసాలు..

- మెటా పండు ప్రో, యూనిట్ మెటా, రెక్సోర్స్ యాపులతో మోసం
- జిల్లాలో 2500 కోట్లు పైనే వ్యాపారం
- డబ్బులు ఇస్తామంటూ సంవత్సరం గడిపిన నిర్వాహకులు
- బాధితులు డిజిపి కార్యాలయం పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు
- ఈ డమ్మీ బిట్ కాయిన్ల కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు
- ఇప్పటికే ఐదుగురు అరెస్టు రిమాండ్ తరలింపు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఈ డమ్మీ క్రిప్టో కరెన్సీ యాపూలు తయారుచేసి ఈ యాపులలో వేలు పెడితే లక్షలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్ల లాభం వస్తుందని సామాన్య ప్రజలతో పాటు ఉద్యోగులు, నిరుద్యోగులను నమ్మ పలికిన నిర్వాహకులు అనేకమంది అమాయకుల వద్ద కోట్లలో పెట్టుబడులు పెట్టించి చేతులెత్తేసిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది.లక్ష పెట్టుబడి పెడితే చాలు సంవత్సరం లోపు మూడు లక్షలు మీ సొంతం..అంతే కాదు విదేశీ ట్రిప్పులు అంటూ మెటా న్ఫడ్ ప్రో యాప్,క్రిప్టో కరెన్సీ యాప్ లలో వేలాది మంది లక్షల్లో పెట్టుబడి పెట్టగా క్రిప్టో కరెన్సీ,బిట్ కాయిన్,ఇలా రకరకాల యాప్ లు ప్రస్తుతం మూతపడగా భాదితులు ఠాణా మెట్లెక్కుతూ న్యాయం చేయాలని వేడుకుంటున్నారు..

2లో

## బాబోయ్.. వద్దు

# ఈ గురుకులం చదువులు..!

దేవంపల్లి గురుకులంలో అన్ని సమస్యలే.. ..
మరుగుదొడ్లు,స్నానాలకు నీళ్ల కరువు...
పట్టించుకోని గురుకులం ఇంచార్జి ప్రిన్సిపాల్..
ఆగ్రహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ..
ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలి.

2లో



మానకొండూర్: ప్రభాతవార్త : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఎన్నో సమస్యల మధ్య తమ పిల్లలు చదువులు కొనసాగించ లేమని , చదువులు ఏమో కానీ తమ పిల్లలు అనారోగ్యంతో బాధపడుతు న్నారని బాబోయ్..వద్దు ఈ గురుకులంలో చదు వులంటూ విద్యార్థులు తల్లిదండ్రుల విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మాన కొండూరు మండలం దేవంపల్లి గురుకుల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు.హాస్టల్‌లో మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి.

## సరస్వతి నిలయంగా

# మంథని అభివృద్ధి

**రూ.45 కోట్లతో మంథనికి నూతన ఏ.టి.సి మంజూరు**

**కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.10 కోట్ల మంజూరు : ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**



2లో

మంథని ప్రభాతవార్త: సరస్వతి నిలయంగా మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు.

# డమ్మీ క్రిప్టో కరెన్సీ పేరుతో దందా

**వెలుగు చూస్తున్న మోసాలు..**

**మెటా పండు ప్రో, యూనిట్ మెటా, రెక్సోర్స్ యాపులతో మోసం**

**జిల్లాలో 2500 కోట్లు పైనే వ్యాపారం**

**డబ్బులు ఇస్తామంటూ సంవత్సరం గడిపిన నిర్వాహకులు**

**బాధితులు డిజిపి కార్యాలయం పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు**

**ఈ డమ్మీ బిట్ కాయిన్ల కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు**

**ఇప్పటికే ఐదుగురు అరెస్టు రిమాండ్ తరలింపు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఈ డమ్మీ క్రిప్టో కరెన్సీ యాపులు తయారుచేసి ఈ యాపులలో వేలు పెడితే లక్షలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్ల లాభం వస్తుందని సామాన్య ప్రజలతో పాటు ఉద్యోగులు, నిరుద్యోగులను నమ్మ పలికిన నిర్వాహకులు అనేకమంది అమాయకుల వద్ద కోట్లలో పెట్టుబడులు పెట్టించి చేతులెత్తేసిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది.లక్ష పెట్టుబడి పెడితే చాలు సంవత్సరం లోపు మూడు లక్షలు మీ సొంతం..అంతే కాదు విదేశీ ట్రిప్పులు అంటూ మెటా ్నఫడ్ ప్రో యాప్,క్రిప్టో కరెన్సీ యాప్ లలో వేలాది మంది లక్షల్లో పెట్టుబడి పెట్టగా క్రిప్టో కరెన్సీ,బిట్ కాయిన్,ఇలా రకరకాల యాప్ లు ప్రస్తుతం మూతపడగా భాదితులు ఠాణా మెట్లెక్కుతూ న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.. జిల్లాలో 2500 కోట్లు వ్యాపారం రెండు సంవత్సరాలు పూర్తిస్థాయిలో వ్యాపారం జరుగగా అనంతరం యాప్ లు మూతపడ్డాయి. బిట్ కాయిన్ పేరిట ఓ యాప్ ఓ వ్యక్తిని లక్షల లో ముంచింది..మరో యాప్ కోట్లలో టోకరా వేసింది..ఇలా ఒక్కరు,ఇద్దరు కాదు వేల సంఖ్యలో పెట్టుబడులు పెట్టినారు. జగిత్యాల జిల్లాలో...ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన పలువురు లక్షల్లో నష్టపోగా..ఫిర్యాదు చేయలేక,బయట చెప్పుకోలేక లోలోపల కుమిలిపోతున్నారు..పెట్టుబడి పెడితే భారీగా ఇస్తామంటు ఆశ చూపిన నిర్వాహకులు చేతులెత్తేయగా.. యాప్ లు మూతబడ్డాయి..దీంతో గత్యంతరం లేక పలువురు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్నారు..జిల్లాలో వేల కోట్లకు పైనే ఈ బిట్ కాయిన్,క్రిప్టో కరెన్సీ వ్యాపారం జరిగింది. సుమారు2500కోట్ల వరకు ఒక్క జగిత్యాల జిల్లా వాసులే పెట్టుబడి పెట్టినట్టు పలువురు పేర్కొంటున్నారుఇదిలా ఉంటే ఆన్ లైన్ యాప్ లలో పెట్టుబడి పెట్టిన వారిలోసామాన్య ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు,టీచర్లు, పోలీసులు,కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని రంగాల వారు ఈ బిట్ కాయిన్ బాధితులుగా ఉన్నారంటే పరిస్థితి ఏంటో అర్థం బి చేసుకోవచ్చు జిల్లాలోని కలెక్టరేట్ లో దాదాపు అనేక మంది వివిధ స్థాయి ఉద్యోగులు ఈ బిట్ కాయిన్,క్రిప్టో కరెన్సీ పేరుతో వచ్చిన రెక్సోస్,డైయాప్, మెటా ఫండ్,యునిట్ మెటా,యూ బిట్ కాయిన్,జీబీ,మెటాఫండ్ ప్రో పేరుతో ఉన్నయాప్ లలో పెట్టుబడులు పెట్టి నిండా మునిగారు..అది ఎంతలా అంటే కొద్ది రోజులు పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు అర్జించిన ఓ వ్యక్తి దాదాపు 25 లక్షలు నష్టపోయాడు. పైసా ఖర్చు లేకుండా దుబాయ్,గోవా,మలేషియా ట్రిప్పులకు సైతం పలువురు పెట్టుబడిదారులు వెళ్లగా ఇది చూసిన మరో వ్యక్తి భూమి తాకట్టు పెట్టి 50 లక్షలు పెట్టుబడి పెట్టగా నాలుగురోజుల తర్వాత ఆ యాప్ మూత పడింది..కింగ్ పిన్ ఎవరో తెలియక,ఎలాంటి ష్యూరిటీ లేకుండా 50 లక్షలు ఆన్ లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి మోసపోగా ఇప్పుడు లబోదిబోమంటున్నాడు. ఇదిలా ఉంటే ఐదు నుండి పదిశాతం వడ్డీకి తీసుకొచ్చి మరి సామాన్యులు ఆన్ లైన్ లో పెట్టుబడి పెట్టడం,నిండా మునగడంతో పలువురు జిల్లా ఎస్పీబి చేశారు.లక్ష కడితే నెలకు నెలకు 12 వేలతో పాటు వెయ్యి డాలర్లు రావటం,ఇతరులను చేర్పిస్తే అదనంగా ఆరు వేలు రావటంతో పెట్టుబడిదారులను నమ్మి 25 నుండి 50 లక్షలు చెల్లించినవారు సైతం జిల్లాలో ఉన్నారంటే మల్టీలెవెల్ మార్కెటింగ్ ఎంతలా పాకిందో అర్ధమవుతోంది..వరుసగా బాధితులు ఎస్పీ ఆఫీస్ మెట్లెక్కుతుండటంతో లోతుగా విచారించగా విదేశాలనుండి డబ్బుల మార్పుడీలుజరుగుతున్న ఈ క్రిప్టో,బిట్ కాయిన్ మాయజాలంలో జగిత్యాల జిల్లా వాసులు 2500 కోట్లకు వరకు పెట్టుబడులు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది.మరి పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుని కీలక నిందితులను అరెస్ట్ అరెస్టు చేసింది. అంతేకాకుండా యూనిట్ మెటా లో జిల్లాలో అనేకమంది పెట్టుబడులు పెట్టగా సంవత్సరం కాలం క్రితం ఈ యాప్ మూతపడగా బాధితులు నిర్వహణ సంప్రదించగా మే లో యాప్ ప్రారంభం అవుతుంది అని తెలపడంతో మోనంగా ఉండగా మే నెలలోడబ్బులు పడకపోవడంతో మళ్లీ డిసెంబర్లో తప్పకుండా పడతాయని నమ్మబలికి నిర్వాహకులు కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారులక్షకు మూడు లక్షలు వస్తాయని,విదేశీ పర్యటనలు ఉంటాయని నమ్మబలకటంతో వేలాది మంది పెట్టుబడులు పెట్టారు,సామాన్య గృహిణీలతో పాటు ఎందరో లక్షల్లో పెట్టుబడులు పెట్టగా యాప్ మూతపడటంతో పలువురు మహిళలు జిల్లా ఎస్పీకి,డీజీపీకి సైతం ఫిర్యాదు చేయగా విచారణ జరిపి కీరోల్ గా ఉన్న ముగ్గుర్ని అరెస్ట్ చేశారు.. కాగా హైదరాబాదు వెళ్లి లోకేష్ తండ్రిని జగిత్యాలకు తీసుకువచ్చి విచారించి అనంతరం ఇద్దరిని రిమాండుకు తరలించారు.అయితే వీరు ఎంత మంది వద్ద ఎన్ని లక్షలు వసూలు చేశారు..ఇంకా బాధితులు ఎవరన్న దానిపై లోతుగా విచారణ జరుపుతున్నారుమెటా పండు ప్రో అనే కాకుండా క్రిప్టో కరెన్సీలో డమ్మీ యాప్ లుగా తయారు చేసిన యూనిట్ మెటా లో ఎక్కువ మంది డబ్బులు పెట్టిన బాధితులకు ఇప్పుడు, అప్పుడు ఇస్తామంటూ డిసెంబర్లో ఇస్తాము అనడంతో ఫిర్యాదులు చేయడం లేదని బాధితులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ డమ్మీ క్రిప్టో కరెన్సీ యాప్ల చైన్ బిజినెస్ సులతో అనేకమంది నీ మోసం చేసి వేల కోట్లలో వ్యాపారం చేసిన నిర్వాహకులను అరెస్టు చేసి వారి ఆస్తులు జప్తు చేసి బాధితులకు అందజేయాలని లేదా అప్పులు చేసి ఇల్లు భూములు అమ్మి ఈ డమ్మీ యాపులలో పెట్టుబడులు పెట్టామని డబ్బులు రాకపోతే ఆత్మహత్య చేసుకోవడమే శరణ్యమని పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని మా డబ్బులు మాకు అందజేయాలని బాధితులు పేర్కొంటున్నారు.

## బాబోయ్.. వద్దు
# ఈ గురుకులం చదువులు..!

**దేవంపల్లి గురుకులంలో అన్ని సమస్యలే.. ..**

**ఇబ్బందుల మధ్య విద్యార్థుల చదువులు....**

**మరుగుదొడ్లు,స్నానాలకు నీళ్ల కరువు...**

**పిల్లల చదువులు ఏమో కానీ, ఆరోగ్య సమస్యలే ఎక్కువ....**

**పట్టించుకోని గురుకులం ఇంచార్జి ప్రిన్సిపాల్..**


**ఆగ్రహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ..**

**ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలి.**

**మానకొండూర్: ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఎన్నో సమస్యల మధ్య తమ పిల్లలు చదువులు కొనసాగించ లేమని , చదువులు ఏమో కానీ తమ పిల్లలు అనారోగ్యంతో బాధపడుతు న్నారని బాబోయ్..వద్దు ఈ గురుకులంలో చదువులంటూ విద్యార్థులు తల్లిదండ్రుల విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మాన కొండూరు మండలం దేవంపల్లి గురుకుల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు.హాస్టల్‌లో మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి.మరుగుదొడ్లు పాడవ డంతో విద్యార్థులు ఒకటి,రెండుకు వెళ్ళడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది.హాస్టల్ లో నీటి సమస్యతో విద్యార్థులు స్నానం చేసేందుకు ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్ పూర్తిగా బ్లాక్ అయి నెలలు గడుస్తున్న మరమ్మతులు చేపట్టకపోవడంతో గురుకులంలో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. అంతే కాకుండా హాస్టల్ లో ఉన్న ఆర్ఓ ప్లాంట్ గత కొన్ని ఏళ్లుగా పనిచేయడం లేదని, మిషన్ భగీరథ నీటి పిల్లలకు ఇవ్వడంతో ఆ నీరు తాగుతున్న విద్యార్థులకు వాంతులు, విరేచనా లు అవుతున్నాయని,ఎలర్జీ అవుతుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ గదులకు కిటికీ డోర్లు ఊడిపోయాయని,డోర్లు లేక దోమలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. గురుకుల విద్యాలయంలో అన్నీ సమస్యలే ఉన్నాయని,సమస్యలను ఇంచార్జి ప్రిన్సిపాల్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురుకులంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సుమారుగా 8 మాసాల క్రితమే ప్రభుత్వం నుండి రూ.20 లక్షలు మంజూరు చేయించినప్పటి, పనులు చేయలేదని తల్లిదండ్రులు ఇంచార్జి ప్రిన్సిపాల్ పై మండిపడుతున్నారు.ఇంచార్జి ప్రిన్సిపాల్ తన బినామీతో నామ మాత్రంగా పనులు చేయించి రూ. 20 లక్షలు స్వాహా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.గురుకులం సమస్యలపై ఇటీవల ఇంచార్జి ప్రిన్సిపాల్,పేరెంట్స్ కమిటీ చైర్మన్ ను నిలదీసి రాస్తారోకో చేశారు.ఇంచార్జి ప్రిన్సిపాల్ ను వెంటనే తప్పించి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులంలో చదువుకునే పేద విద్యార్థుల చదువుల కోసం ప్రతి యేటా కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుంటే విద్యార్థులకు గురుకు లంలో కనీస సౌకర్యాలు కరువైయ్యాయన్నారు. గురుకులంలో అధ్వానంగా తయారయిందని, దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్టల్లో పిల్లలతో వంట సామాగ్రి పెద్ద పెద్ద బోళ్లను వారితో మోయిస్తూ పనులు చేపించుకుంటున్నారు. భద్రత లేని గురుకులంలో పిల్లలు ఎలా ఉండగలరని తల్లిదండ్రులకు భయం వెంటాడుతుందన్నారు. వసతి గృహంలో విరిగిన



కిటికీలు తలుపులు అపరిశుభ్రత మరుగుదొడ్లు స్నానపు గదులు, ఎటు చూసినా పిచ్చి మొక్కలు, పశువులు, జంతువులు సంచారం, అపరి శుభ్రతమైన త్రాగునీరు, పనిచేయని ఫ్యాన్లు మరెన్నో సమస్యలు నెలకొన్నాయి. అంతేకాకుండా బాత్రూంలో పరిశుభ్రత లోపించడంతో విద్యా ర్థులు రోగాల బారిన పడుతూన్నారు. దసరా సెలవులకు ముందు పిల్లలం దరికీ చర్మ వ్యాధులు, గజ్జి తామర వంటి రోగాలు వ్యాప్తి చెంది తీవ్ర ఇబ్బం దులకు ఎదుర్కొన్నారు. పిల్లలు అనారోగ్య సమస్యల తో చదవలేక పోతు న్నారని ఇలాగే కొనసాగితే తమ పిల్లల్ని ఇంటికి తీసుకువెళ్తామని తల్లిదం డ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురుకుల విద్యాలయాలంటే గతంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎంతో గొప్పగా ఉండేవని, నేడు అధికారుల నిరక్ష ్యంతో పిల్లలు చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారని దీంతో గురుకు లాలపై పిల్లల తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోతుందన్నారు. ఇప్పటికై నా జిల్లా అధికారుల స్పందించి గురుకులంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించి విద్యార్థులకు మంచి సౌకర్యాలను కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# సరస్వతి నిలయంగా మంథని అభివృద్ధి

**రూ.45 కోట్లతో మంథనికి నూతన ఏ.టి.సి మంజూరు**

**కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.10 కోట్ల మంజూరు**

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని ప్రభాతవార్త:** సరస్వతి నిలయంగా మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట ఐ.టి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం రాష్ట మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కులు, కళ్యాణ లక్షి ్మ వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు.పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఏ.టి.సి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవలే కాటారం లో రూ.35 కోట్ల తో ఏటిసి ప్రారంభించామని మంత్రి తెలిపారు.రూ.45 కోట్లు ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గం తీర్చిదిద్దుతు న్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఏ.టి.సి కేంద్రం ఏర్పాటు కాబోతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ సెంటర్, రైతు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. యువతకు మార్గదర్శకం చేసేందుకు ఏ.టి.సి సెంటర్ ఏర్పాటు కాబోతుం దని అన్నారు. మంథని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలో వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేశామని అన్నారు. పట్టణంలో నిర్మించే కమ్యూనిటీ హాల్స్ మంథని ప్రజలు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని అన్నారు. మంథనీ పట్టణ హెడ్ క్వార్టర్ లో రూ.30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు వేసామని, అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణానికి రూ.1కోటి ,మున్నూరు కాపు భవనానికి రూ .60 లు మంజూరు చేసామని అన్నారు. మధుర పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ.25 లక్షల, వినాయక మండపం రూ.10 లక్షలు, మహా లక్షి ్మ దేవాలయానికి రూ.10 లక్షలు, చిన్నప్పపెద్దప్ప ఆలయానికి రూ.10 లక్షలు, మహిళా భవనానికి రూ.50 లక్షల కేటాయించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు రిక్రియేషన్ అయ్యేందుకు రూ.50 లక్షల మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజల ఇంట్లో వివాహాల సమయంలో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి కమ్యూనిటీ వాళ్లు చిన్న కమిటీ ఏర్పాటు చేసుకుని త్వరగా తిను కమిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేసుకోవడంలో కృషి చేయాలని అన్నారు. కమిటీ హాల్స్ నిర్మాణా నికి అవసరమైన భూమి ఎంపిక చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతినెల రూ.2000 స్కాలర్షిప్ అందించా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంతో చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరానికి

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
### ట్రినిటీలో ఎంబిఎ ఓరియంటేషన్ డే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

లక్ష్యంతో చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరానికి చేరుకోవచ్చని ట్రినిటీ విద్యా సంస్థల ఫౌండర్, చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కొరకు ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గత 40 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సేవలందిస్తూ ఎందరో మంది విద్యార్థుల జీవితాలను స్థిర పడే విధంగా చేస్తుందన్నారు. విద్యార్థులు మొదటి రోజు నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఏవో సురేష్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, ఎంబిఎ విభాగధిపతి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, సీనియర్ ఆధ్యాపకులు పర్ష రమేష్, శ్రీలత, సాయి, శ్రావణి తదితరులున్నారు.




## నేరాలు-దారుణాలు

## ఎల్ మడుగులో యువకుడు గల్లంతు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలం ఖాన్సాయిపేట గ్రామ శివారులోని గోదావరి నదిలోని ఎల్ మడుగు వద్ద అదే గ్రామానికి చెందిన సూరి (21) అనే యువకుడు విద్యుత్ మోటర్ ఆన్ చేయడానికి వెళ్లి సోమవారం కాలు జారి నదిలో పడిపోయాడు. ఎల్ మడుగు వద్ద గోదావరి నది భారీ లోతుగా ఉండటంతో పాటు నది ప్రవాహం తీవ్రంగా ఉండటంతో యువకుడి ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల రోదనలతో తీర ప్రాంతం మారు మోగింది. యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఈ నెల 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీలోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, కమీషనరేట్ స్థాయిలో మొదటి మూడు స్థానాల విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరనే అంశంపై ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ధరూర్ లో అర్ధరాత్రి దొంగల బీభత్సం

### తాళం వేసిన ఇండ్లనే టార్గెట్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం ధరూర్ లో ఆదివారం అర్ధరాత్రి దాటాక తాళం వేసిన నాలుగు ఇండ్లను టార్గెట్ చేసిన దొంగలు గ్రామంలోని మంథని కవిత, షేక్ షబానా, ధ్యాగల నరేష్, శ్రీనివాస్ ఇండ్లలోఒకే రోజు రాత్రి దొంగతనాలకు పాల్పడ్డారు. ముందుగానే పగలు తాళం వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనానికి పాల్పడ్డట్టు సమాచారం కాగా అదే ఊరిలో ఆదివారం రోజున పెళ్లి భరాత్ సందడితో దొంగలు ముందుగానే టార్గెట్ చేసిన ఇండ్ల తాళాలు పగలగొట్టి నాలుగు ఇండ్లలో పది తులాల బంగారం, వెండి 45 తులాలతో పాటు 2 లక్షల 20 వేలకు పైగా నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని అపహరించినట్లు సమాచారం సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించి దోపిడీకి గురైన ఇండ్లలో దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**మల్యాల , ప్రభాత వార్త:**

మల్యాల మండలం రాజారం గ్రామంలో నివాసం ఉంటున్న గుర్రం సుమలత (28) సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిదూలానికి చీరతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది, ఎస్ ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన సుమలతకు 13 సంవత్సరాల క్రితం మండలంలోని రాజారం గ్రామానికి చెందిన గుర్రం నరసయ్యతో వివాహం జరగగా, నాలుగు నెలల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లాడు, అతని భార్య సుమలత తన పిల్లలతో కలిసి రాజార్రా లోనే నివాసం ఉంటుంది, కాగా,సుమలతను అత్తమామలు , ఆడబిడ్డలు తోపాటు అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి వేధింపులకు గురి చేయడంతో, వేధింపులకు తట్టుకోలేక సుమలత ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు వివరించారు, మృతురాల తండ్రి గంగారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు .

## స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పార్టీ సంగతన్ సృజన్ అభియాన్‌లో భాగంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పరిశీలకులు డా, నరేష్ కుమార్, టీపీసీసీ ఆర్గనైసర్, అబ్జర్వర్ డిసిసి దరఖాస్తు ఫారం అందజేశారు జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మరియు అనేక మంది ఇతర నాయకులతో అసిఫాబాద్ జిల్లాలో ఎఐసిసి పరిశీలకుడు మరియు పార్టీ సీనియర్ నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ హై కమాండ్ తెలంగాణలో స్థానిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు నడుం బిగించిందన్నారు.ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సంగథన్ సృజన్ అభియాన్‌ను ప్రారంభించనున్నారు . కొమురంభీమ్ అసిఫాబాద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమిస్తారు. కార్యనిర్వాహక కమిటీలు మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ కూడా ఏర్పాటు చేయబడతాయి. ఈ కార్యక్రమంలలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, ఎమ్మెల్సీ విఠల్, టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణ, బిసిసి విశ్వ ప్రసాద్ రావు, బాలేష్ గౌడ్, మల్లేష్, మాజీ ఎమ్మెల్యే న ఆత్రం సక్కు, పిసిసి కోఆర్డినేటర్ శ్రీనివాస్, అసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గుండ శ్యామ్, మహిళా నాయకులు, యూత్ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**చొప్పదండి ప్రభాతవార్త:**


మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఈ మేరకు ఆర్నకొండ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో కరీంనగర్ నుండి లక్షట్ పేట వెళుతున్న పాల వ్యాను ఆర్నకొండ నుండి కరీంనగర్ వెళ్తున్న బైకులు ఎదురుగా ఢీకొట్టడంతో సుల్తానాబాద్ మండల పరిధిలోని పూసల గ్రామానికి చెందిన మెరుగు సాయి కిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు ద్విచక్ర వాహనం వెనకాల కూర్చున్న మెరుగు మహేష్ కు గాయాలు అయ్యాయి మేరుగు శంకరయ్య ఫిర్యాదు మేరకు డీసీఎం వ్యాన్ డ్రైవర్ ముదెల్ల రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.

## రైతు శ్రేయసే లక్ష్యం

### -సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

**ప్రభాతవార్త కొనరావుపేట:**

రైతు శ్రేయసే సెస్ సంస్థ లక్ష్యమని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు సోమవారం మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన రైతు స్వామీదాస్ ఆవు గతంలో విద్యుత్ షాక్ ప్రమాదం మరణించింది రైతుకు సెస్ సంస్థ ద్వారా 40,వేల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందజేస్తామని రైతు సంక్షేమం కోసం విద్యుత్ సంస్థ నుండి సహాయ సహకారం అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సింగల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి ఏఈ దివ్య లైన్స్పెక్టర్ వైకుంఠం సోలుపాటి బాపు రెడ్డి, బెందెం శ్రీనివాస్ రెడ్డి. గ్రామ రైతులు కొమురయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి,జగన్,రాజు,వెంకటేష్, చంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు. తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుని అరెస్ట్

### బంగారం, నగదు, మత్తు మాత్రలు, మొబైల్ ఫోన్ స్వాధీనం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని గర్షకుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు నిందితున్ని సోమవారం అదుపు తీసుకున్నారు. పట్టుబడిన నిందితున్ని సోమవారం కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం మీడియా ముందు హాజరు పరిచే వివరాలు వెల్లడించారు. గంగాధర్ మండలంగర్షకుర్తి కి చెందిన గజ్జల శంకరయ్య (76), అతని భార్య గజ్జల లక్షి ్మ (70) ఒంటరిగా ఉండేవారు.వారి ఇంటికి సమీపంలో ఉండే నిందితుడు కత్తి శివ అనునతను అప్పుడప్పుడు వారికి బయట నుండి మందులు, అవసరము ఉండే ఇంటి సామానులు తెచ్చి ఇచ్చి సహాయపడేవాడు. శివ ఈ మధ్య ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాట కి అలవాటు పడి, అప్పులు పాలయ్యాడు. జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము అయి, గజ్జల శంకరయ్య మరియు లక్ష్మి లను చంపి, లక్ష్మీ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడు. ప్లాన్ ప్రకారం తాను గతంలో ముంబైలో కల్లు దుకా ణంలో పని చేస్తున్నప్పుడు, కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, ప్లాన్ ప్రకారం అక్టోబర్ 7, 2025 ఉదయం 08:30 గంటల సమయంలో, శంకరయ్య, లక్షి ్మలకు జ్వరం, జలుబు , దగ్గు మరియు ఒళ్లు నొప్పులు ఉన్నాయని తెలుసుకొని, వారి ఇంటికి తన దగ్గరున్న మత్తు మాత్రలు తీసుకపోయి, ఇవి వేసుకుంటే మీ జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులు వెంటనే తగ్గుతాయని నమ్మించాడు . అ ఇద్దరు వృద్దులు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు. ఆ ఇద్దరు వృద్దులు మత్తులోకి అపస్మారక స్తితిలోకి వెళ్లిన తర్వాత లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించి పరారయ్యాడు. అనంతరం గ్రామంలోని కట్ల శ్రీనివాసాచారి అనే గోల్డ్ స్మిత్ వద్ద ఆ బంగారాన్ని అమ్మి రూ.1,85,000/ నగదు తీసుకొని అప్పులు కట్టుకున్నాడు. అపస్మారక స్థితిలో ఉన్న వృద్దులు శంకరయ్య, లక్ష్మిని సాయంత్రం ఆసుపత్రికి తరలించగా, శంకరయ్య చికిత్స పొందుతూ మరణించాడు. వృద్దురాలు లక్షి ్మ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు కత్తి శివ( 37) ను సోమవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు.అతనివద్ద నుండి 25,000/ నగదు, మత్తు మాత్రలు, 20 గ్రాములు 250 మిల్లీగ్రాముల బరువుగల బంగారు పుస్తెల తాడు , సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మొదట అనుమానాస్పద మృతిగా ఈ కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేసి హత్య కేసు గా నిర్ధారించి నిందితున్ని పట్టుకున్న పోలీస్ అధికారులు ఏసిపి విజయ కుమార్, సీఐ ప్రదీప్ కుమార్, ఎస్.ఐ వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చారి, కానిస్టేబుల్ లు జంపన్న , అరవింద్ లను సిపి అభినందించినారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని కోళ్ల ఫారం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని కోరుట్లకు చెందిన యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం కోరుట్ల శాలివాహన యువజన సంఘం అధ్యక్షులు మారుపాక వినోద్ వెంకటాపూర్ శివారు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## యాదవుల ఆత్మ గౌరవాన్ని అన్ని రంగాల్లో నిలబెడతా

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లాలో గ్రామ గ్రామాన సభ్యత్వాలు పూర్తి చేసి యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులు సాధించి యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతానని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని సంఘ భవనలో నిర్వహించారు.. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామాంజనేయులు యాదవ్, ఆసరి మల్లేష్ యాదవ్,దండికే అరవింద్ యాదవ్, మేడిపల్లి మండల నాయకులు కాడవేణి మల్లేష్ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, ,లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన



హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..ఈ కార్యక్రమంలో.. పోరుమల్ల గ్రామ యాదవ సంఘ సభ్యులుమాధం మల్లయ్య, లక్కం కొమురయ్య, మాధం మల్లారెడ్డి, గుయ్య మల్లయ్య, మాధం కొమురయ్య, నారకట్ల రాజు, నారకట్ల మల్లేష్, ఐలవేణి వెంకటేష్, గుయ్య అంజన్న,లక్కం నరేష్, నారకట్ల పెద్ద బుమన్నా, రాజేందర్, భీమక్క, సాయవ్వపాల్గొన్నారు.




## ఓటు చోరి కి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓటు చోరీకి పాల్పడి గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గెలిచి అధికారంలోకి వచ్చిందని ఇందుకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట్, జోగన్ పల్లి గ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్యాల కిషన్ రావు, సరికెళ్ళ నరేష్,పూదరి నర్సయ్య, జాగర్ల మహేష్, జాగర్ల రాజయ్య, సంద మహేష్, శనిగరపు రాజయ్య, పత్తిపాక రాజు, శనిగరపు వినోద్, గుండవేణి రాజలింగం, జవుడం మల్లేష్,బొడ్డు మహేష్,నల్ల రాజశేఖర్,మంద శంకర్, బీనవేణి గంగాధర్, అడ్లగట్ట రాజేష్, ఉరుమడ్ల నర్సయ్య, జాన సురేష్,తుక్కయ్య గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్ట నూతన కమిటీ నూతన కమిటీ నియామకం

**కోరుట్ల, ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా వోడ్నాల రామారావు, ప్రధాన కార్యదర్శిగా గట్ల ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధిగా చింత సూర్యనారాయణ ప్రసాద్, జిల్లా కన్వీనర్‌గా బద్రి సృజన్ కుమార్, కోకన్వీనర్‌గా గోన అక్షయ నియమితులయ్యారు.ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షునిగా బుర్రాన్ నాగరాజు, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షునిగా అబ్బోరి రాజ నర్సయ్య, అధికార ప్రతినిధిగా కైలాస సాయి కృష్ణ నియమించబడ్డారు. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షుడు వోడ్నాల రామారావు మాట్లాడుతూ,త్వరలోనే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, సమాచార హక్కు చట్టం అమలు పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తదుపరి రాష్ట్ర కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంచుకొని, సమస్యల పరిష్కారానికి ఈ చట్టాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఉద్యోగం నుండి తొలగించి, ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుట్ల పట్టణ అంబేద్కర్ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసిన వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి అడ్డుకోవడం, కుల వివక్ష చూపడాన్ని వారు తీవ్రంగా ఖండించి నిరసన వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలే గౌరవిస్తుంటే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని దళిత సంఘాలు జిల్లా కలెక్టర్ ను కలిస్తే చులకనగా మాట్లాడారని అన్నారు. సుల్తానాబాద్ మండలం లోని ఓ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆయన అడ్డుకోవడాన్ని తప్పుపడుతున్నామని . జిల్లా కలెక్టర్ ను కలవడానికి వెళ్లిన దళితుల పట్ల కూడా ఆయన కుల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఆయనపై ప్రభుత్వం విచారణ చేసి కలెక్టర్ ఉద్యోగం నుండి తొలగించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య , తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,బద్ది మురళీధర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కండ్లే మైకల్, దామ కొండయ్య, ఉయ్యాల శేఖర్, సిరికొండ రాములు, కండ్లే గంగాధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లిటరసి పై శిక్షణ కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కోరుట్ల, భీమారం, మేడిపల్లి, కథలా పూర్ మండలాల ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుల డిజిటల్ లిటరసి పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభ మైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్ మాట్లాడుతూ డిజిటల్ లిటరసి కార్యక్రమంను ప్రతీ ఉన్నత పాఠశాల నందు విధిగా నిర్వ హించాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం కోడింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లకుసంబంధించిన కంప్యూటర్ అవగాహనను రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కె.రాజ్ కుమార్, నాగరాజు, సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వారి ఆధ్వర్యములో కరాటే స్టేట్ సెలక్షన్ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల కేరళ హైస్కూల్ పాఠశాలకు చెందిన అబ్దుల్ ముజిల్, గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన అఫీరా ఖానం, శైమా మెహ్రీన్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపికయ్యారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను కరాటే కోచ్, గ్రీన్ వుడ్ పాఠశాల కరెస్పాండెట్ అబ్దుల్ మోయిస్ లు అభినందించారు.

## బదిలీ పై వెళ్తున్న ఎంపీడీఓ ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**మేడిపల్లి, ప్రభాతవార్త:**



మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న పద్మావతి సోమవారం బదిలీ పై వెళ్తున్న సందర్భంగా మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ శాలువా తో సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, పాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్దం రాజేందర్ రెడ్డి, ముస్కెమ్ జలంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి జన్మదిన సందర్భంగా బుక్స్, పెన్సిల్ పంపిణీ...

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు నాలుగవ తరగతి విద్యార్థి నాంపల్లి మణికంఠ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్,బుక్స్, పెన్సిల్ టేబుల్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద విద్యార్థులంటారని, ఏ వేడుక సందర్భంలో నైనా చదువుకు ఉపయోగ పడేలా వస్తువులు ఇచ్చినట్లయితే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్,ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, మాధవి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన బ్రీడింగ్ హెర్చరీస్ లో వ్యక్తి మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో నిర్మాణం అవుతున్న శాతవాహన బ్రీడింగ్ అండ్ హెర్చరీస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు ఆదివారం రోజున రాత్రి సమయంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ కు చెందిన వారు ఇందులో పెయింటింగ్ వర్క్ కాంట్రాక్ట్ తీసుకొని పనులు చేసుకుంటున్నారు. వీరిలో సోరెన్, ముస్లిం ఖాన్ అను ఇద్దరు యువకులు డబ్బుల విషయం లో గొడవ పడి మొదటి అంతస్తులో కొట్టుకునే క్రమంలో ముస్లిం ఖాన్ అనే వ్యక్తి సోరెన్ ను క్రిందకు తోసి వేయడం తో అతని తలకు బలమైన గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్సు సహాయం తో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకు వెళ్లిన కొద్ది సేపటికే సోరెన్ చనిపోయినట్లు వారు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల స్వాతి తెలిపారు. సంఘటన స్థలాన్ని తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ సందర్శించి కేసు కు సంబంధించిన వివరాలు ఆరా తీశారు.

## యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. సోమవారం జిల్లా కార్యాల యాల సముదాయ భవనంలో గృహనిర్మాణ శాఖ, మున్సిపల్, ఎంపిడివో అధికారులు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షి ంచారు. సమీక్షలో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వివరాలను, సమస్యలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 10982 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 7343 మార్కౌట్ చేయగా 2984 బేస్మెంట్ స్థాయిలో 721 గోడల నిర్మాణం వరకు 369 స్లాబ్ దశకు రాగ 3 ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జగిత్యాల జిల్లా 22 స్థానంలో ఉందని అధికారులు మెదటి 5 స్థానాల్లో ఉండే విధంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరిత్వగతిన పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పనులు పూర్తయిన సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ వారిగా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. పనులలో సమస్యల గురించి అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను సమన్వయం చేసుకుంటూ పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు. నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు తెలుపాలన్నారు. ప్రొసిడింగ్ ఇచ్చిన ఇండ్ల నిర్మాణం పనులు దీపావళి వరకు ప్రారంభిచకపోతే రెండు, మూడు సార్లు నోటీసులు ఇచ్చి ఇతర అర్హులైన లబ్దిదారులను ఎంపికచేయాలనీ ఆదేశించారు. పనులు పూర్తి చేసిన లబ్ధిదారులకు ఖాతాల్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల సంబంధిత అధికారులను సంప్రదించాలని లబ్ధిదారులకు సూచించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ నుండి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఉచిత ఇసుక లభిస్తుందని అవసరమైన లబ్ధిదారులకు ఇసుక బజారు గురించి వివరించి నిర్మాణాలకు ఉచిత ఇసుక పొందేలా సూచించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన పరిధిలోనే 400600 చదరపు అడుగుల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు తెలపాలన్నారు. బిల్లుల్లో జాప్యం, ఇతర సమస్యలుంటే పంచాయతీ కార్యదర్శుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మేస్త్రి, కూలీల కొరత లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అవగాహనా కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జగిత్యాల, మెట్టుపెల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, ట్రైని అదనపు కలెక్టర్ కన్నం హరిణి, హోసింగ్ పిడి ప్రసాద్, డిపివో మదన్మోహన్, ఎంపిడివో లు, ఎంపివో లు, క్లస్టర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్బంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు

## గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు

పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ .2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు తాగుతున్నామన్నారు. మహబూబ్ పల్లి నుంచి తోటగోపయ్యపల్లి వయా లక్షీ మ్రపూర్ కు రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మించాలని కొత్త శ్రీనివాస్ రమాదేవి దంపతులు అడిగిన వెంటనే 2028 లోగా రోడ్డు నిర్మించి ఓట్లు అడుగుతానని శ్రీధర్ బాబు వాగ్దానం చేశారు. పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, నల్లా లు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజిఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజ్మీఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్, రావ్నికటి సతీష్ కుమార్, కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, నాయకులు పేరవేన లింగయ్య, శ్రీరాంబట్ల శ్రీనివాస్, శ్రీపతి బానయ్య, జనగామ నర్సింగరావు, సేగ్గం రాజేష్, వోడ్నాల శ్రీనివాస్, సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయి గణేష్ అయిలి శ్రీనివాస్, హుసేన్ భీ, ఆరెల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్, ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో, ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

చందుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:




చందుర్తి మండలం లో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో 38 మందికి 12 లక్షల పదివేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో ఆర్థిక సహాయం మంజూరు కావడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు కి కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జమల్లేశం నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, న్యాత నవీన్, ఇందూరి మధు, చంటి ఏసుదాసు, ప్రసాద్, గసికంటి ప్రణయ్, వట్టి మల్ల రవి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 లోపు పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

**సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 28 లోపు పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నడుస్తున్న 28 అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాలలో తెలంగాణ పారామెడికల్ డిప్లమా కోర్సులలో 202526 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం తెలంగాణ పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసిందని అన్నారు. డిఎంఎల్‌టిలో 30 సీట్లు, డయాలసిస్‌లో 30 సీట్లు కోర్సులలో చేరడానికి ఇంటర్‌లో బైపిసి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, బైపిసి విద్యార్థుల సరిపడా లేని సందర్భంలో ఇంటర్ ఎంపిసి విద్యార్థులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 28 సాయంత్రం 4 గంటల లోపు సింగరేణి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో దరఖాస్తు స్వీకరిస్తామని, అదనపు సమాచారం కొరకు పారామెడికల్ బోర్డు వెబ్ సైట్ సందర్శించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల16 జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం జగిత్యాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని సోమవారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ప్రజావాణికి 271దరఖాస్తులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖా స్తులు సోమవారం స్వీకరిం చినట్లు ఒక ప్రకటనలో అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు ఉత్తమాటే

**వచ్చే ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారు.**
**బతుకమ్మ చీరల పంపిణీ లేక మహిళలకు అవమానం.**
**ఆరు గ్యారెంటీల అమలు అయ్యేనా..?**
**బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉత్తమాటేనని, హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు,6 గ్యారంటీలను ప్రకటించి అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలను 100 రోజులలో నెర వేర్చుతామని వాగ్దానం చేసినప్పటికీ అమలు చేయలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మహిళలకు బాకీ సుమారు రూ. 60,000, వృద్ధులకు రూ. 50,000, దివ్యాంగులకు రూ. 54,000 వంటి చెల్లింపులు బాకీ ఉన్నదని, పెళ్లిళ్లకు తులం బంగారం వంటి వాగ్దానాలపై కాంగ్రెస్ నేతలు పెదవి మెదపడం లేదని అన్నారు. కాగా అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని,ఇప్పటికిప్పుడు తెలంగాణలో ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ పార్టీకి 85 సీట్లు వస్తాయన్నారు.కేసీఆర్ చేసిన అభివృద్ధిలో హాఫ్ ఇంచ్ కూడా రేవంత్ రెడ్డి చేయలేదని, జూబ్లీహిల్స్‌లో కేసీఆర్, మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేస్తారన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అమలులో ప్రభుత్వం చేతులెత్తేసిందని,కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వైపు చూస్తున్నారని,త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అంతే కాకుండా అమలు కానీ హామీలతో ప్రజలను మోసగించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,ఇప్పుడు ఆ వాగ్దానాలను మరిచిపోయిందని విమర్శించారు.రూ.4 వేల చొప్పున ఇస్తామన్న ఆసరా పింఛన్లను ఇప్పటికే రూ.2 వేల చొప్పునే ఇస్తున్నారని, రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిగా అమలుచేయలేదని,కల్యాణలక్ష్మి జాడేలేదని విమర్శించారు. తెలంగాణలో ఆడపడుచుల పండుగ అయిన బతుకమ్మ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చీరలను పంపిణీ చేయకుండా కించపరిచిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు,ముఖ్యంగా రైతులు సిద్ధంగా ఉన్నారని,ఇకనైనా ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజా ప్రభుత్వంకు పాలాభిషేకం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అభివృద్ధి విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయని, రాజన్న అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి 150 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నారన్నారు. ఇప్పటికే 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం చేసి శృంగేరి పీఠాధిపతులు,శాస్త్ర ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఆలయ విస్తరణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భీమేశ్వర ఆలయంలో ప్రత్యామ్నాయంగా ఆర్జిత సేవలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భీమేశ్వర ఆలయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 3 కోట్ల 40 లక్షలతో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసారని, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆలయ పరిరక్షణ సమితి సభ్యుల సూచనలు సలహాలు కూడా ఇది వరకు తీసుకున్నారన్నారు. రాజన్న ఆలయంలో సుమారు 64 నుండి 70 పిల్లర్లతో మండపాల నిర్మాణం చేసే క్రమంలో పెద్ద పెద్ద మిషన్స్ ద్వారా వేయాల్సి ఉంటుందని, ఆ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశారన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి ఒక్కడి ఏజెండా కాదు ఇది రాజన్న భక్తుల ఎజెండా అని, 100 సంవత్సరాల కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు వసతులు కల్పించడానికి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారని, ఆలయం బంద్ అనేది అవాస్తవంస్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భీమరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరీ లాజర్, జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, మాజీ ఎంపీపీ మాకిలీ ఇజ్రాయిల్, పాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు బొంగోని రాజా గౌడ్, వేల్మ నవీన్ రెడ్డి, కొంద్ర గంగాధర్, ఉరుమడ్ల నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బలగం రాజేష్, ఎండి మోబిన్ పాష, మాజీ ఎంపిటిసి దాసరి శంకర్, మండల కిసాన్ సెల్ మామిడి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముస్కేం జలంధర్ గౌడ్, మార్గం నరసారెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, దామెర సాల్మన్, మేదరి రాజన్న , ఎండి యూసుఫ్, అంకం ప్రభాకర్, కుంట శంకర్, ధోనిపాల శంకర్, చిట్యాల రాజేష్ రావు, శ్రీనివాసరావు, జంగిలి నరేష్ పాల్గొన్నారు...

## ప్రజలకు అండగా కాంగ్రెస్ నాయకులు

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలంలోని మన్నేగూడెం గ్రామానికి చెందిన వాసం గంగుపై గత వారం రోజుల క్రితం కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన వాసం గంగుకి జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగింది. ఈ నేపథ్యంలో, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి సోమవారం రోజున ఆసుపత్రికి వెళ్లి వాసం గంగును పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కేవలం పరామర్శతోనే ఆగకుండా, గంగు గారి వైద్య ఖర్చులకు సహాయంగా సింగిరెడ్డి నరేష్ రెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉంటామని, మానవత్వంతో ఈ సహాయం అందించామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉరుమట్ల లక్ష్మణ్, బక్కురి నరేష్, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూరం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీం కోర్టు జడ్జిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

**నల్లజెండాలతో కలెక్టరేట్ ముందు ఎంఆర్‌పిఎస్ నిరసన**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జడ్జిపై దాడిని నిరసిస్తూ కలెక్టరేట్ ముందు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని డిమాండన చేశారు. అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీతో విచారణ చేయించాలన్నారు. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ అంబాల నరేష్, టౌన్ అధ్యక్షులు పెర్క సాగర్, మంథని చందు, పల్లె బాపు, కన్నూరి ధర్మేందర్, అగ్గిమల్ల కొమురయ్య, నేరమట్ల రామస్వామి, కాంపెల్లి రాజేశం, లింగమూర్తి తదితరులు

# మెట్‌పల్లి వార్త



## పది నెలలకు దొరికిన యువకుని ఆచూకీ

**తప్పిపోయిన యువకున్ని భార్యకు అప్పగించిన పోలీసులు.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** తప్పిపోయిన పది నెలలకు యువకుడి ఆచూకీ దొరికిన ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..కుటుంబ సభ్యుల కథనం ప్రకారం..మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి చెందిన పూసాల నరేందర్ అనే వ్యక్తి తన భార్య లత తో కలిసి హైదరాబాద్ బొడుప్పల్ లో పెళ్లికి 26



122024న వెళ్లారు.కాగా నరేందర్ మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో అదే రోజు తప్పిపోయాడు.దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకపోయింది. తదనంతరం బొడుప్పల్ ప్రాంత పోలీసులకు నరేందర్ కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.కాగా గత నెల రోజుల క్రితం నరేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో రంగారెడ్డి జిల్లాలోని మానవ సేవ అనాథాశ్రమం వారు చేరదీశారు.కొద్ది రోజులకు నరేందర్ మానసికంగా కుదురు కోవడంతో..తన వివరాలు వెల్లడించగా,ఆశ్రమం వారు సోషల్ మీడియా గ్రూప్ లలో నరేందర్ వివరాలు పోస్ట్ చేసారు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు సోమవారం రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్ లో నరేందర్ ను భార్య లతకు పోలీసులు అప్పగించారు.దీంతో నరేందర్ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ,అనాథ ఆశ్రమం,అక్కడి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఓటు చోరీపై స్వచ్ఛంద సంతకాలు

**మల్లాపూర్ ప్రభాతవార్త**



మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోర్ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని స్వచ్ఛందంగా సోమావారం రోజున సంతకాలు పత్రలపై పెట్టడం జరిగింది .ఇట్టి పత్రాలను ఆ పార్టీ అధినాయక పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మిట్టపల్లి జీవన్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, సిరిపురం రవీందర్, మనలా నాగయ్య, వడ్డే నర్సారెడ్డి, మాట్ల సోమయ్య, బండారి రమేష్, నల్ల రాజారెడ్డి,నూతి పెళ్లి రాజాము, రామ లక్ష్మణ్, గొట్టి పెడతా రమేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 11000 రూపాయల ఆర్థిక సాయం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:** జగిత్యాల ప్రాంతములోని దత్తు గిర్ని వద్ద మన నిరుపేద పద్మశాలి దాదాపు 50 సంవత్సరం ల నుండి (టిఫిన్ సెంటర్ )అటుకులు !! మిర్చి నడిపిస్తూ తన పిల్లల తో కాలం గడుపుతున్న మచ్చ గంగారాం (హోటల్) గత 8 రోజుల క్రితం అనారోగ్యం తో మరణించినారు వారి కుటుంబాన్నీ ఆదుకోవటానికి దాతల సాయం తో 11000/ పదకొండు వెల రూపాయలు అందిచబడినవి, ఇట్టి కార్యక్రమం లో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపకులు ఆకు బత్తిని (గౌరి) శ్రీనివాస్ కళాశ్రీ అధినేత గుండేటి రాజు ,పోపా గౌరవ అధ్యక్షులు అలిశెట్టి రాజు ,సేవా సమితి ఉపాధ్యక్షులు కొక్కుల సుదర్శన్, సహాయ కార్యదర్శి సంగీత శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులు జోగమల్లేశం, మాచర్ల శంకర్,కొక్కుల శేఖర్ ,పొలస శంకర్,సాంబారి శ్రీనివాస్,అలుసా దయాకర్,అలుసా ప్రకాష్,చిలుక శ్రీనివాస్,బోగ రాజేశం తదితరులు పాల్గొన్నారు

## రైతులు మద్దతు ధరను పొందాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వరి ధాన్యం అమ్ముకోవాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం రైతులకు సూచించారు. మండలంలోని పెద్ద లింగాపూర్, చి క్కుడువానిపల్లి, అ నంతారం, ముస్కానిపేట, గాలిపెల్లి, పొత్తూరు గ్రామాల్లో ఐకేపీ మరియు సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం మద్దతు ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిందని, ఏ గ్రేడ్ రకం క్వింటా రూ. 2,389, సాధారణ రకం రూ. 2,369కు కొనుగోలు చేయాలని నిర్దేశించిన దృష్ట్యా కొనుగోళ్లు చేపడుతున్నామన్నారు. వర్షాల సాకుతో దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే లబ్ధిపొందాలన్నారు. అనంతరం మండల పరిషత్



కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అర్హులైన 71మందికి ముఖ్య మంత్రి సాయ నిధి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యమహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు రాజేశం, వీరేశం, రజనీకాంత్, వెంకటరెడ్డి, పసుల వెంకటి, అంతగిరి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, సంజీవ్, అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం అభివృద్ధి పై రాజకీయం వద్దు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ పాలన ఫ్లెక్సీ కి మండల కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి అవుతుంటే బిజెపి, బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. గత పది సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోని రాజన్న ఆలయం అభివృద్ధి అవుతుంటే ఎందుకంత కళ్ల మంట అని ప్రశ్నించారు. ఆగమ శాస్త్రం ప్రకారమే ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ దహనం చేయడం సిగ్గుచేటు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంపై రాజకీయం చేయవద్దు అని స్పష్టం చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఎవరు అడ్డుపడిన ఆలయ అభివృద్ధి మాత్రం నిలిపే ప్రసక్తే లేదు అని తెలిపారు. హిందూ ధర్మం అనే గొప్పగా చెప్పుకునే వారు హిందూ దేవాలయం అభివృద్ధి చెందితే బాధ ఎందుకని ప్రశ్నించారు. పదేళ్లుగా



బీజేపీ, బిఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు రాజన్న గుడి నీ ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారు అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి జరిగితే మింగుడు పడడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెల నరసింగం గౌడ్, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, ఆరెపల్లి బాలు, మండల నాయకులు మచ్చ శ్రీనివాస్, లింగాల భూపతి, పెద్దూరు తిరుపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డి, కటకం రాజశేఖర్, గుగ్గిల శ్రీకాంత్, కొత్త రవీందర్, మునిగల రాజు, చుక్క శేఖర్, ఎగుర్ల ప్రశాంత్, మిరాల శ్రీనివాస్ యాదవ్, అభి, సుద్దాల కరుణాకర్, సుద్దాల శ్రీనివాస్, రాపల్లి ఆనందం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## పొత్తూరులో హమాలి కార్మిక సంఘం జిల్లా మహాసభ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని పొత్తూరు గ్రామములో హమాలి కార్మిక సంఘం 4వ మహాసభ సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా సీపీఐ పార్టీ సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ పాల్గొన్నారు. మహా సభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నెల 26న వేములవాడలో ఏఐటీయూసీ 4వ మహా సభ జరుగనున్న నేపథ్యంలో కర పత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు, హమాలి సంఘం అధ్యక్షులుగా భూంపెల్లి భూంరెడ్డి, ఉపాధ్యక్షులుగా తాండ్ర ఎల్లయ్య, గుంటిరాజయ్య, ప్రధాన కార్యదర్శి బచ్చుపల్లి శంకర్, కార్యదర్శులుగా ఎర్రం మల్లయ్య, తాటకర్ల శంకర్, కదురు మొండయ్య ఉన్నారు.

## చివరి గింజ వరకు కొంటాం



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ప్యాక్స్ పరిధిలోని జిల్లెళ్ళ, నేరెళ్ల, చిన్న లింగాపూర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ ఛైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేస్తామని అన్నారు. నేరెళ్ళ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చైర్మన్ భాస్కర్ గౌడ్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏవైనా ఇబ్బందులు కలిగితే తమ దృష్టికి తీసుకువస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. గత సంవత్సరం లాగే రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్స్ అనిల్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ గౌడ్, తాండ్ర రవీందర్ రావు, నారాయణ గౌడ్, పొన్నాల కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింగారెడ్డి, రవి, శ్రీనివాస్ గౌడ్, శోభ, ప్యాక్స్ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ హరిసిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 81 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి. గీతే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అభివృద్ధి పేరుతో రాజన్నను దూరం చేస్తారా

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

దక్షి ణ కాశీ గా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి కోట్లాది ప్రజల ఇలవేల్పు, కష్టాలను, బాధలను కోరిన కోర్కెలు తీర్చే రాజన్న దర్శనం భక్తులకు కొనసాగించాలనీ బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. తెలంగాణ సహా దేశం నలుమూలల నుండి నుంచి నిత్యం 50 వేల మంది భక్తులు దర్శించుకునే పుణ్యధామం ఎములాడ అన్నారు. అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు దూరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమంటే తమ బాధలను దేవదేవుడికి చెప్పుకునే అవకాశాన్ని దూరం చేయడం అన్నారు. రాజన్నను దర్శించుకుందామని వస్తే భీమన్న వద్దకు వెళ్లాలని చెప్పడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం జరుగుతుందన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా బీజేపీ ఉద్యమిస్తుంది అన్నారు . ఆలయ అభివృద్ధికి బిజెపి వ్యతిరేకం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ రాంప్రసాద్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు వైశాలి , సురేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు శ్రీహరి , అధికార ప్రతినిధి సురేష్ జిల్లా వాణిజ్య సెల్ దేవేందర్ రెడ్డి , పట్టణ కమిటీ కార్యదర్శి వినయ్ , పట్టణ ఉపాధ్యక్షులు శ్రీధర్, శేఖర్ , అభి రాహుల్ , మురళి కనకయ్య రామారావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త. :

జిల్లాలో హోమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన సుధాకర్ కుటుంబ సభ్యులకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హోమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 15,000 ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే అందజేశారు . ఈసందర్భంగా పోలీసు శాఖ ఎల్లప్పుడూ తమ సిబ్బంది వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## మానేరు వాగులో పడి వ్యక్తి మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త. :

పొత్తూరు గ్రామానికి చెందిన బండారి వెంకటయ్య(48)ప్రమాద వశాత్తు మానేరు వాగులో పడి మృతి చెందినట్లు స్థానిక అదనపు ఎస్ ఐ లక్పతి సోమవారం తెలిపారు. మృతుడు గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతూ అప్పుడప్పుడు హమాలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం రోజున హమాలి పని కెళ్ళి సాయంత్రం 5 గంటలకు స్నానానికి శివారులోని మానేరు వాగుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నడకకు వెళ్లిన గ్రామస్తులకు వెంకటయ్య వాగులో శవమై కనిపించడము, సైకిల్ పై ఆరేసి ఉన్న దృశ్యాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య బండారు లక్ష్మి ్మ ఫిర్యాదు మేరకు అదనపు ఎస్ ఐ గుగులోతు లక్పతి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# బీసీలకు న్యాయం ఎప్పుడు?



### పూడూరులో రిజర్వేషన్ డిమాండ్‌తో ధర్నా
### ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్

కొడిమ్యాల, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం ప్రకటించినా కోర్టు స్తంభన ఆదేశాలతో ఎన్నికలు నిలిచిపోవడం పట్ల జిల్లాలోని ముఖ్యంగా కొడిమ్యాల మండల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మండలంలోని పూడూరు గ్రామ ప్రధాన రహదారిపై సోమవారం రోజున బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా పాలనా వ్యవస్థలో భాగస్వాములుగా గుర్తించాలని, కోర్టు ఆంక్షల వెనుక దాక్కోకుండా చట్టపరమైన మార్గాల్లో రిజర్వేషన్ అమలు జరగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న బిసి నేత బింగి మనోజ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేవలం సంఖ్యల ఆట కాదు ఇది సమాజ న్యాయం అని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే బీసీ వర్గాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగుతాయని హెచ్చరించారు. బోగ రాకేశ్ మాట్లాడుతూ ఇన్నేళ్లుగా మన వర్గం వెనుకబడిపోయిందని ఇప్పుడు ఇచ్చిన హామీ అమలవుతుందని ఆశ పుట్టింది కానీ మళ్లీ కోర్టు వ్యవహారం అంటూ ఆలస్యం చేస్తున్నారని అన్నారు. నాయకులు పులి వెంకటేశ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల అంశం కేవలం ఎన్నికల వ్యూహం కాకుండా సామాజిక సమతుల్యతకు సంబంధించిన అంశం. ప్రభుత్వం తక్షణమే సవరణలు చేసి కోర్టు ఆంక్షల పరిధిలో కూడా రిజర్వేషన్ కొనసాగించే మార్గాలు అన్వేషించాలని సూచిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీపై నమ్మకం ఉంచిన ప్రజలు ఇప్పుడు నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం చట్టపరమైన మార్గంలో ముందడుగు వేస్తేనే ఈ అంశం సానుకూల దిశగా సాగుతుందని లేకపోతే రాబోయే ఎన్నికల వాతావరణంలో ఈ అంశం మళ్లీ రాజకీయ రంగు పులుముకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాచకొండ చంద్రమోహన్, మిట్టపల్లి మల్లేశం, సలావొద్దీన్, ఆకుల వెంకటేశ్, లింగాగౌడ్, ఎగుర్ల తిరుపతి, స్వామి వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కార్డియో పల్మనరి రిసాసిటేషన్ (సిపిఆర్ )వారోత్సవాలు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్లో లో సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మరియు జిల్లా అధికారులు, వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సిపిఅర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూకార్డియాక్ అరెస్ట్ వల్ల చాలా మంది యుక్త వయసులోనే మరణిస్తున్నారని అందరూ సిపిఅర్ పైన అవగాహన కలిగి ఉన్నట్లైతే కార్డియాక్ అరెస్టు వచ్చిన వారిని 10 పర్సెంట్ ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం రోజులు జిల్లాలో అన్నీ చోట్లా సి పి అర్ పైన విస్తృతమైన అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. డాక్టర్ లవ కుమార్, డాక్టర్ నరేశ్ మన్న క్వీన్స్ తో డెమో చేసి చూపించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అందరీ చేత ప్రతి ఒక్కరూ తన ఆరోగ్యం పట్ల మరియు తోటి వారి ఆరోగ్యం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజా గౌడ్, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, ట్రైని అదనపు కలెక్టర్ కే. హరిణి,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేశ్, డి ఆర్ డి ఓ రఘువరన్ వివిధ జిల్లా అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## ఎన్ స్వి డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



2025 విద్యా సంవత్సరంలో ఎన్ స్ వి డిగ్రీ కళాశాలల నుండి డిగ్రీ పూర్తిచేసిన సుమారు 280 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి గ్రాడ్యు యేషన్ ప్రశంసా పత్రం అందిస్తూ కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు భారతదేశంలో అన్ని స్థాయిల ఉద్యోగాలకు అర్హత కలిగిన డిగ్రీ పట్టా పొందడం అంటే చాలా ఉన్నతమైన విషయమని, విద్యార్థులు ఇంతకంటే ఎక్కువ శ్రద్ధతో ఉన్నత చదువులు చదివి రాబోయే రోజుల్లో గ్రూప్ 1, సివిల్ సర్వీసెస్ లాంటి ఉద్యోగాలలో స్థిరపడి కళాశాలకు, వారి తల్లిదండ్రులకు, మన జగిత్యాల జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ లు మునీందర్‌రెడ్డి,మల్లికార్జున్,ఆధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా కోకో కబడ్డీ పోటీలకు ఎంపికైన చల్గల్ విద్యార్థినీలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ ఉన్నత పాఠశాలకు చెందిన రిషిక, సంజన నిచిత కబడ్డీ కోకో పోటీలో ప్రతిభను కనబరచి ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు పిడి వెంకటలక్ష్మి తెలిపారు ఎంపికైన విద్యార్థినీలను ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు లతా దేవి ఏపీసీ చైర్మన్ నీరటి సుకన్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటి క ప్పుడు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. బాధి తుల యొక్క ప్రతి ఫిర్యా దును ఆన్ లైన్‌లో పొందు పరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# జగిత్యాల వార్త

## బోనస్ రాకపాయె

### -ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో వేసవి కాలం సీజన్ రైతులకు సన్న రకం ధాన్యం బోనస్ డబ్బులకు ఎదురుచూపులు తప్పడం లేదు. వేసవిలో విక్రయించిన సన్న వడ్లకు బోనస్ అందలేదని వెంటనే ఇప్పించాలని కోరుతూ రైతులు ప్రజావాణిలో కలెక్టర్ ను కోరారు ..ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్నా సన్న రకం ధాన్యం బోనస్ డబ్బుల జాడే లేదు. ఒకవైపు వానాకాలం పంటల సాగు పెట్టుబడి పెరిగింది. దీనికి తోడుగా ఎరువుల ధరలు కూడా పెరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో పంటల సాగుకు ఉపయోగపడుతుందని సన్నరకం వైపు మొగ్గు చూపిన రైతులకు సకాలంలో బోనస్ డబ్బులు రాకపోవడంతో ఆవేదన మిగిలిస్తోంది. ఇప్పటికే వానకాలం సీజన్ నాట్లు వేసి కోత దశకు వచ్చిన.. యాసంగికి సంబంధించిన సన్న రకం ధాన్యం బోనస్ డబ్బులు మాత్రం రావడం లేదనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి,బందెల మల్లన్న,బుచ్చి రెడ్డి,కొట్టాల మోహన్ రెడ్డి,పడిగేల రాజన్న, పన్నాల తిరుపతి,కాటిపెల్లి సురేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే అధికారిక సమావేశాలకు అర్హత కలిగి ఉన్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అనుబంధ జిల్లా శాఖ జగిత్యాల జిల్లా కార్యవర్గం లనసాగు కాలపరిమితి ఈ నెల 19 వ తేదీతో ముగియనున్నందన కేంద్ర సంఘం ఆదేశాల మేరకు 2025 సెప్టెంబర్ నెల 14 వ తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబడి 2025 అక్టోబర్ 12 ఉదయం 11,00 గంటలకు జిల్లా సంఘం సంఘ కార్యాలయం లో జిల్లా సంఘం ఆధ్యక్షులు బి. చంద్రయ్య ఆధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సర్వసభ్య సమావేశములో 20252028 మూడు సంవత్సరాలకు నూతన కార్యవర్గమున ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రొసీడింగ్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ జిల్లా కలెక్టరతో పాటు జిల్లా స్థాయి అధికారులందరికి పంపినట్లు జిల్లా సంఘం అధ్యక్షులు బి. చంద్రయ్య, కార్యదర్శి, ఎల్ల వేయి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు నాల్గవ తరగతి ఉద్యోగుల శాశ్వత నియామకాలను ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్పై పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, కారుణ్య నియామాల విషయంలో 5 శాతం నిష్పత్తి విధానాన్ని ఎత్తివేయాలని నిత్యావసర వస్తువుల కొనుగోలు శక్తి పడిపోయిందని, ఉద్యోగులకు ఇవ్వవలసిన కరువు భత్యం ఇవ్వాలని, విద్యార్హతలున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, పలు తీర్మానాలను ఆమోదించినట్లు ప్రకటనలో తెలిపారు

# కొరియర్, కార్గో సెంటర్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

ప్రజల భద్రతే లక్ష్యం సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్‌లో ఉన్న కొరియర్ ఆఫీసులు, కార్గో సెంటర్లు, పార్సెల్ సెంటర్లలో పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలకు పోలీసు కమిషనర్ గౌష్ ఆలం స్వయంగా బస్టాండ్ , ఆర్టీసీ కార్గో కార్యాలయం వద్ద పర్యవేక్షి ంచారు.నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను గుర్తించేందుకు ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీసు జాగిలాలు ఖిరాంబోఖి (ట్రాకర్), ఖిలియోఖి (నార్కోటిక్), ఖిమైకిఖి, ఖిటైసన్‌ఖి (స్నిఫర్) పాల్గొన్నాయి.టౌన్ డివిజన్ పరిధిలోని కిసాన్ నగర్, బొమ్మకల్ చౌరస్తా, హౌసింగ్ బోర్డు కాలనీ, రామ్ నగర్, ముఖరాంపుర, జ్యోతి నగర్, కాశ్మీర్ గడ్డ, గోదాం గడ్డతో పాటు పలు ముఖ్య ప్రాంతాలలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న కొరియర్, కార్గో కార్యాలయాలలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.ఈ ఆకస్మిక తనిఖీల గురించి పోలీసు కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "కొరియర్, కార్గో మార్గాల ద్వారా ఆబ్జెక్షన్ మెటీరియల్ అయిన నిషేధిత మాదక ద్రవ్యాలు, గంజాయి, ఎక్స్‌ప్లోజివ్స్, ఫైర్ ఆర్మ్స్ అక్రమంగా రవాణా అవుతున్నాయనే అనుమానంతో ఈ తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. . ప్రజల రక్షణార్థం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు.ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద పార్సెల్‌లు లేదా కార్యకలాపాల గురించి సమాచారం అందించాలని సీపీ ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి , పుల్లయ్య ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



# పూర్వ ప్రాథమిక కేంద్రాలలో నమోదు పెంచాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ కేంద్రాలలో నమోదును పెంచాలని, ప్రతి కేంద్రంలో 20 మంది పిల్లలు తగ్గకుండా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారంకలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎంఈఓలు, ఎంపీడీవోలు, సిడిపివోలతో పూర్వ ప్రాథమిక పాఠశాలలపై సమీక్షి ంచారు. జిల్లాలో నిర్వహిస్తున్న 20 పూర్వ ప్రాథమిక కేంద్రాల్లో నమోదు తక్కువగా ఉందని, వారం రోజుల్లోగా ప్రతి కేంద్రంలో 20 మంది పిల్లలను నమోదు చేయించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రాల్లో ఇప్పటికే ఇన్స్ట్రక్టర్, ఆయా నియామకం పూర్తయిందని తెలిపారు. ఐసిడిఎస్, విద్యాశాఖ, ఎంపీడీవోలు సమన్వయంతో ఈ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన పూర్తి చేయించాలన్నారు. సమర్థ వంతంగా కేంద్రాలను నిర్వహించాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొం డయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సిడిపివోలు, ఎంపీడీవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

**-20 విడుతల్లో 1129 మందికి రూ.2.93 కోట్ల సాయం**

**-చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ పేద,మధ్య తరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. సోమవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయ కార్యాలయంలో 71 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం ప్రైవేటు దవాఖాన్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. గతంలో మాదిరి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు. ఇల్లంత కుంట మండలంలో ఇప్పటి వరకు 20 విడుతల్లో 1129 మందికి



2,93,00,500 రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేశామన్నారు. కాగా, 20వ విడుతలో 71 మందికి 18,16,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై శశికళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యమహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి,రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్, వెంకటరెడ్డి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, గొడుగు హరికుమార్, సంజీవ్, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ పదవి కోసం వెలిచాల రాజేందర్ రావు తరపున దరఖాస్తు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక కోసం ఏఐసీసీ పరిశీలకులు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ సోమవారం మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ 1981 నుంచి కాంగ్రెస్ పార్టీలో వెలిచాల రాజేందర్ రావు ప్రస్థానం మొదలైందన్నారు. 1987 లో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి యూత్ కాంగ్రెస్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. అదేవిధంగా రాజేందర్ రావ్ గుండి గోపాలరావుపేట సింగిల్ విండో చైర్మన్ గా, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ చాంబర్ ఆఫ్ మార్కెట్ కమిటీ అసోసియేషన్ చైర్మన్ గా, నెడ్ క్యాప్ గా డైరెక్టర్ పనిచేశారని చెప్పారు. 2024లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా రాజేందర్రావు పోటీ చేశారనీ, ఎన్నికల్లో మూడు లక్షల అరవై వేల ఓట్లు సాధించారని తెలిపారు. డిసిసి అధ్యక్షుడిగా రాజేందర్ రావును నియమించాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల ప్రకాష్, ఆకుల నరసన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, గండి రాజేశ్వర్, ఉప్పరి రవి, శ్రావణ్ నాయక్, జువ్వాడి మారుతి రావు, బాషవేణి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌కు అత్యుత్తమ సీబీఎస్ఈ పాఠశాల అవార్డ్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి చాలా విశిష్టమైనదని గుర్తించిఆదివారం హైదరాబాద్ లో నిర్వహించి నటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలకు అత్యు త్తమ సీబీఎస్ఈ పాఠశాల అవార్డు అందజేసినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. విద్యాసంస్థల ఆరంభం నాటి నుండే విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ,అగ్రశ్రేణి అధ్యాపకులచే నాణ్యతమైన విద్యను అందిస్తూమని వివరించారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా భారతదేశంలోని ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థలైన ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు, ఎయిమ్స్, మెడికల్ కళాశాలలో, సీఏ పరీక్షల ఫలితాలలో సీట్లు సాధించే విధంగా విజయం సాధింప చేస్తున్నామని తెలిపారు. విద్యా సంస్థల్లో అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలను అంతర్జాతీయ జాతీయస్థాయిలో ప్రశంసింపబడ్డాయన్నారు. విద్యారంగానికి తలమానికంగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. హైదరాబాద్లో గ్లోబల్ ట్రైంఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇండియా కంక్లేవ్ సమావేశంలో రాజకీయ ప్రముఖుడు సముద్రాల వేణుగోపాల చారి,సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా బెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల అవార్డును స్వీకరించడం జరిగిందన్నారు.ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి, చేయూత నందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైతులకు మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో గ్రామ రైతు పైడిపెల్లి రాజు సాగుచేసిన అజిత్ గోల్డ్ అను మొక్కజొన్న రకం పై సోమవారం రోజున రైతులకు క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించినట్లు కంపెనీ అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ టి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ రకం మొక్కజొన్న అన్ని రకాలైన వాతావరణ పరిస్థితులను తట్టుకొని, పెద్ద సంఖ్యలో కంకులను కలిగి అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డీలర్, శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ చిగురుమామిడి సతీష్, అయ్యప్ప ఫర్టీ లైజర్ సందీప్, కంపెనీ ప్రతి నిధులు రాము, సంతోష్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 271దరఖాస్తులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటో రియంలో కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దర ఖాస్తులు సోమవారం స్వీకరిం చినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 271 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబు పాల్గొన్నారు.

# విప్లవ ఉద్యమాలలో.. స్థల మార్పిడి ఉంటుంది.. అస్త్ర సన్యాసం ఉండదు..

మనస్సు మార్చుకున్న వేణుగోపాల్‌కు..

సికాస కార్యదర్శి అశోక్ హితబోద..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** సమాజంలో వర్గాలు, కులవివక్ష, ఆదిపత్య దోపిడి అంతం కావాలని, సమసమాజం కోసం భారత దేశంలో వందల సంవత్సరాలుగా ప్రజలు పోరాటాలు కొనసాగిస్తున్నారు. ఈ పోరాటాలు అనేక రూపాలలో కొనసాగిస్తారు. నిరసనలు, మూతికి గుడ్డలు కట్టుకుని కావచ్చు.. నల్ల జెండాలతో కావచ్చు.. గ్రామ బహిష్కరణలు కావచ్చు, దోపిడి దారులకు పనులు బంద్ చేయడం కావచ్చు.. కార్మికులు ఉత్పత్తిని బంద్ చేయడం కావచ్చు.. చట్టబద్ధమైన అనేక ప్రయత్నాలు విప్లవ సంఘాలతో కలిసి ప్రజలు నాటి నుండి నేటి వరకు కొనసాగిస్తున్నారు. చిట్టచివరకు మాత్రమే ప్రజలు ప్రజాకంతకులకు తీవ్రమైన శిక్షలు వేస్తున్నారు. ఇది చారిత్రక సత్యమని భారత విప్లవోద్యమ తిరోగమనానికి ఆటంకంగా మారి, ద్రోహం తలపెడుతున్న వేణుగోపాల్ కనీసం నీకు జన్మనిచ్చిన తల్లి మధురమ్మకు ప్రతిజ్ఞ పూర్వకంగా ప్రకటించుకున్న పార్టీలోని వీలునామా మరిచి, నీవు అమ్మకుసైతం ద్రోహం చేస్తున్నావు.. అంటూ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కార్యదర్శి అశోక్ పేరున సోమవారం విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో మావోయిస్టు అగ్రనేత వేణుగోపాల్ వక్రబుద్ధితో అస్త్ర సన్యాసం తీసుకుంటామని ప్రకటించడం సరైంది కాదని, ప్రజా ఉద్యమంలో స్థల మార్పిడి ఉంటుంది.. అస్త్ర సన్యాసం ఉండదని సికాస కార్యదర్శి అశోక్ తన లేఖలో పేర్కొన్నారు. సింగరేణిలో నిరసనలు, బంద్‌లు అనేక పోరాట రూపాలలో సింగరేణి ప్రారంభించిన తొలి నాళ్ల నుండి కొనసాగుతున్నాయని, " బాంచెన్ దొర.. కాల్మొక్త దొర.." ఇక చెల్లదంటూ జగిత్యాల జైత్రయాత నుండి ప్రారంభించి సింగరేణిలో ఉద్యమాలకు సైరెన్ మ్రోగించారని, సికాస 1982లో ప్రారంభమై నాటి నుండి నేటి వరకు కార్మిక ఉద్యమంలో సైరెన్ మ్రోగించిన విషయాన్ని సికాస నేత గుర్తు చేసారు. దేశంలో బొగ్గు గనుల ఉద్యమాలకు ఆదర్శమైందన్నారు. కార్మికులకు త్రాగునీరు, విద్య, వైద్య, నివేశ సౌకర్యాల కోసం సాధించిన నిరసనల వల్ల ఎన్నో ఫలితాలు సాదించుకున్నారని సికాస నేత తన లేఖలో పేర్కొన్నారు.


సింగరేణి కార్మిక సమాఖ్య (సి.కా.స)



ం ా జ య ం

అమలు చేసిన అనేక రకాల నిర్బాందాలను భరిస్తూ, అలుపెరగని పోరాటాలు కార్మికులు నేటికి చేస్తున్న విషయాన్ని గుర్తు చేసారు. ఆర్థిక పోరాటాలు, రాజకీయ పోరాటంగా మలిచారని పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో ప్రయత్నాలు సికాస నిర్వహించిన పోరాటాలకు అండగా నిలిచిన విప్లవ వీరులు 36మంది సికాసలో రక్త దర్పణం చేసిన విషయాన్ని సికాస నేత అశోక్ లేఖలో వివరించారు. పురటినొప్పులు లేనిదే.. తల్లి బిడ్డకు జన్మనివ్వదు.. అన్నది ఎంత వాస్తవమో.. ఉద్యమంలో పోరాటాలు, త్యాగాలు లేనిదే హక్కులు సాధించలేమన్నది సింగరేణి కార్మికుల జీవితాల్లో నిలిచిందన్నారు. సింగరేణి కార్మికుల పోరాటాల చరిత్ర మావోయిస్టు నేత వేణుగోపాల్‌కు తెలియనిది కాదు.. ఆయన ఇప్పుడు ఆ వాస్తవాలను వక్రబుద్ధితో వక్రీకరిస్తూ చరిత్రను తలకిందులుగా చూపడానికి ప్రయత్నిస్తున్నారని సికాస కార్యదర్శి అశోక్ తన లేఖలో దుయ్యబట్టారు. ఇప్పుడు వేణుగోపాల్ మార్క్సు సిద్ధాంతం నుండి కర్మ సిద్ధాంతంలోకి జారుకుంటున్నాడని, గత సంవత్సర కాలంగా ఆయనలో మొదలైన తిరోగమన ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి

మెల్లమెల్లగా ఒక గుంపును పోగుచూసు కుంటున్నాడు. అందులో జినుగు నర్సింహారెడ్డి లాంటి ఒకరిద్దరిని ఏజెంట్లుగా పెట్టుకుని తేనే పూసిన కత్తిలాగా తన పనిని పార్టీలో కొనసాగిస్తూ వస్తున్నాడు. అమరవీరుల త్యాగాలను హేళన చేస్తూ మనువాదుల ముహుర్తాలకు.. సహాయాన్ని అందిస్తూ భారత విప్లవ పురోగమనాన్ని అడ్డుకోవడానికి వేణుగోపాల్ పునుకున్నాడని సికాస నేత తీవ్రంగా అరోపించారు. సిద్ధాంత చర్యలను, వ్యూహ్ ఎత్తుగడలను కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకునే పద్ధతికి తిలోదకాలు ఇచ్చి, దోపిడి దారుల ఏజెంట్లు అయిన పాలకుల భవిష్యత్తును నెత్తినెత్తుకున్నాడని ఆయన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలోని విప్లవ శ్రేణుల్లో ప్రజాస్వామ్యవాదుల్లో, చివరకు ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వేణుగోపాల్ ఈ పనిచేస్తున్నాడని, అనేక త్యాగాలు చేసిన విప్లవకారులు కాలమాన అవసరాలకు తగ్గట్టుగా వ్యూహ ఎత్తుగడలను మార్చుకోవడానికి ఎప్పుడు వెనుకాడరని ఆయన లేఖలో పేర్కొన్నారు. కాలమాన పరిస్థితుల పేరుతో వేణుగోపాల్ మనువాదులు చెప్పే కర్మ సిద్ధాంతం విప్లవ పురోగమనానికి పనికిరాదని సికాస భావిస్తుందని అశోక్ తన లేఖలో వివరించారు. శ్రమదోపిడి లేని సమాజ లక్ష్యంగా చట్టబద్ధ ప్రజస్వామ్యయుత పోరాటాలను సికాస కొనసాగిస్తుందని, కార్మికుల సమస్య పరిష్కారం కోసం మెజార్టీ కార్మికుల అభిప్రాయాలతో అన్ని పోరాట రూపాల్లో ముందుకు సాగుతుందని ఓటమి, విజయానికి తల్లిలాంటిదని, ఉద్యమాల్లో, పోరాటాల్లో ఇక ఎప్పుడు వెనకడుగు వేయదన్నారు. మావోయిస్టు నేత వేణుగోపాల్‌కు ఇవన్ని తెలియని విషయాలు కాదని, పేజీల కొద్ది రాయనివి కావని, పచ్చకామెర్ల రోగిలాగా ఇప్పుడు పూర్తి విరూద్ధంగా మాట్లాడుతున్నారని, గుంపు కడుతున్నారని, ఆయన చెబుతున్న సిద్ధాంతం చెల్లుబాటు కాదన్నది వేణుగోపాల్‌కు తెలిసికూడా గందరగోళం సృష్టిస్తున్నాడని సికాస కార్యదర్శి అశోక్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. సికాస తరుపున మేము చికోగో అమరవీరుల రక్తంతో మొదలైన ఎర్రజెండా పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ, కార్మికుల హక్కుల సాధనలో మరింత ముందుకు సాగుతామని సికాస కార్యదర్శి అశోక్ తన సుదీర్ఘ లేఖలో తేల్చిచెప్పారు. ఇప్పటికైన వేణుగోపాల్‌కు ఏ మాత్రమైన అమరవీరుల త్యాగాలపైన ఏమాత్రం గౌరవం ఉంటే తప్పుడు ఆలోచనలు, విదానాలు మానుకోవాలని సికాస నేత అశోక్ తన ప్రకటనలో హితబోదచేసారు.

# హుజూరాబాద్ వార్త



## ఓట్ చోరిని అడ్డుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం..

మండల అధ్యక్షులు పెద్దికుమార్



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి పౌరునికి సంబందించిన ఓటు హక్కును కొంతమంది అధికార దాహంతో తప్పుడు మార్గంలో అడుగులు వేసి, ఓటును చోరి చేస్తున్నారని దానిని అరికట్టడానికి ఏఐసిసి, పిసిసి, డిసిసిల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అధేశాల మేరకు సోమవారం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఓట్ చోరిని అడ్డుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం.. అంటూ ఓటు చోరి పేరిట ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించి, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాథమిక హక్కు అని, ప్రజల ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పాడుతాయని గుర్తుచేస్తూ, ఎన్నికల సమయంలో ఓట్లు చోరి చేస్తూ అవతవకలకు పాల్పడుతున్నారని పెద్ది కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరి కార్యక్రమానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాడుతున్నారని, ఓటు చోరితో దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రజలను దయనీయమైన స్థితిలోకి నెట్టుతుందని అన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య మనుగడకు పెద్ద ముప్పుగా మారుతాయని దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పెద్దికుమార్ అన్నారు. ప్రజలు ఓటును కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ అవగాహన కార్యక్రమాలు ప్రారంభించిందన్నారు. ప్రతిపౌరుడు తన ఓటు విలువను గుర్తుచేయడం, దానిని కాపాడుకోవడం ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేవిధంగా కేంద్ర ఎన్నికల కమీషన్ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పెద్ది కుమార్ డిమాండ్ చేసారు. అందుకే ఎక్కడ ఎన్నికలు జరిగిన నిష్పక్షింగా, పారదర్శకంగా జరగాలన్నారు. ఓటు చోరి ఆపు.. ప్రజాస్వామ్యాన్ని రక్షించు.. అనే నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి, సంతకాలు సేకరణ కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె సంపత్, వి రామకృష్ణ, రాజయ్య, స్వామి, వీరారెడ్డి, సాయిరాం, పరమేశ్వర్, శివకుమార్‌లతో పాటు అనేక మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన సమితి స్థాయి క్రీడా పోటీలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ తో పాటు మల్లారెడ్డి పల్లి ఫ్రెండ్స్ యువ చైతన్య క్లబ్ ఆధ్వర్యంలో సమితి స్థాయి క్రీడలైన కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్, షాట్ పట్ పోటీలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ విజేతలకు జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు నాని, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పజావాణిలో.. మడిపల్లి రైల్వే ఆర్‌వోబి బ్రిడ్జి నిర్మాణం మార్చవద్దంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ మండలంలోని చెల్పూర్, మడిపల్లి గ్రామాలకు సంబంధించిన అనేక మంది రైతులు మడిపల్లి 18ఈ గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సంబంధించిన నిర్మాణంపై రైల్వే అధికారులు ఇప్పటికే స్థల సేకరణ పూర్తి చేసారని, అన్ని విధాల సర్వే చేసిన అనంతరమే బ్రిడ్జి ప్లానింగ్‌ను ఎవరికినష్టం జరగకుండా పాత రహదారిలోనే ప్లాన్ చేసారని ఇప్పుడు కొందరు దానిని తప్పు పడుతూ, గవర్నమెంట్ బాటలో ఎక్కువ వచ్చే విధంగా ప్లానింగ్ చేసారని కొందరు వ్యక్తులు కావాలని అడ్డుకుంటున్నారని, ఈ బ్రిడ్జినిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం మేరకు అధికారులు సృష్టించిన ప్లాన్ ప్రకారమే జరగాలని, ఎలాంటి ప్లాన్ మార్పిడి చేయవద్దని సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో రైతు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు రైతులు వినతి పత్రం సమర్పించారు. మడిపల్లి, చెల్పూర్ గ్రామాల ప్రజలకు ఇప్పుడు నిర్మించబోయే బ్రిడ్జి ఉపయోగకరంగా ఉంటుందని, అప్పటి రాష్ట్ర మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సుమారు ఐదు కోట్ల రూపాయలతో తారు రోడ్డు రెండు గ్రామాల మధ్య వాగు మీద వంతెన, మరో రెండు కోట్ల బ్రిడ్జి కనస్ట్రక్షన్ చేయడం జరిగిందని, ఈ బ్రిడ్జి మీదుగా ఈ రెండు గ్రామాల ప్రజలే కాకుండా ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి, లక్ష్మాజిపల్లి, కనగర్తి, జమ్మికుంట మండలంలోని మడిపల్లి,



అంకుషాపూర్ గ్రామాల ప్రజలతో పాటు హుజురాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ రోడ్డు మార్గం ద్వారానే ప్రయాణం చేస్తారని ఈ దిశగా ప్రయాణం చేయడం వల్ల సుమారు 15కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. మడిపల్లి, చెల్పూర్ గ్రామాల ప్రజలకు ఇరువైపుల పంటభూములు ఉండడం వలన రోజుకు పలుమార్లు వస్తుంటారని రైతుల శ్రేయస్సు కోసం ఈ బ్రిడ్జి నిర్మాణం యధావిధిగా కొనసాగాలని, ఒకరిద్దరు వ్యక్తుల కోసం ప్లాన్ మార్చితే 5కిలో మీటర్ల దూరం పెరుగుతుందని, దీని వల్ల రైతాంగానికి నష్టం జరుగుతుందని రైతులు సురేందర్‌రెడ్డి, నేరేళ్ల శ్రీనివాస్‌గౌడ్, పి రమేష్, శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు వినతి పత్రంలో పేర్కొన్నారు.

## తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సెక్రెటరీగా కిషన్

**కమలాపూర్, ప్రభాత వార్త:** హైదరాబాద్ ఏఐటీయూసీ రాష్ట్ర సురవరం సుధాకర్ రెడ్డి భవన్ లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల కిషన్ ను రాష్ట్ర సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

# రాజకీయ పలుకుబడితో భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం

### తమ భూమిని తమకు ఇప్పించండి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని రాజీవ్ నగరులో తమకుచెందిన విలువగల ఇంటితో కూడిన భూమి ఉందని, జంగం దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తమ ఇంటిని కూల్చి భూమిని ఆక్రమించుకునే ప్రయత్న చేస్తున్నాడని నాగుల విజయకుమారి, గోషిక సరోజ, గోషిక పుష్పలత ఆరోపించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ ఇంటిపక్కనే ఉన్న వేరే సర్వే నెంబరులో భూమిని కొనుగోలు చేసిన దేవేందర్ రెడ్డి, తమ ఇల్లు భూమిని సైతం అందులో కలుపుకోవడాని చూస్తున్నాడని అన్నారు. ఈ విషయమై మున్సిపల్, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, దీంతో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దళితులమనే కారణంతో తమభూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న జంగం




దేవేందర్ రెడ్డికి అధికారులు వంతపాడుతున్నారని వారు ఆరోపించారు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన వందేళ్ళ ఆస్థిని దౌర్జన్యంగా కాజేయ్యాలని చూస్తున్న దేవేందర్ రెడ్డి నుండి కాపాడి తమకు న్యాయం చేయాలని బాధితులు గోడు వెల్లబుచ్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమభూమిని తమకు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో చింతల స్వామీదాస్, బుస్స సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 3లో సమస్యలను పరిష్కరించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 3లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటి యుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్ డిమాండ్ చేశారు. యూనియన్ ప్రాజెక్ట్ సెక్రటరీ పలుకుల మ హేందర్ ఆధ్వర్యంలో ఓసిపి పిఓ, మేనేజర్‌కు సమస్యలపై సోమవారం వినతి పత్రాలను అందజేశారు. రోడ్లు పూర్తిగా ప్కాడెపోయాయని, సరిపడా గ్రేడర్లు, డోజర్లు లేవని, డంపర్లలో ఎసిలు సరిగ్గా పని చేయడం లేదని, ఫైలెట్ క్వారీలో లైటింగ్ సరిగా పనిచేయడం లేదని, వీటిని పరిష్కరించాకే సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, చింతల మురళీ, సాదరి రమేష్, జి.వెంకటేష్, శ్యాంసన్, గడ్డం రాజ్ కుమార్, ఎంబడి పోషన్న, కొయ్యడ వేణు, పిడుగు వెంకటేష్, సాగే కృష్ణ, బూర్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## సిపిఆర్‌తో గుండె ఆగిన వ్యక్తికి పునర్జీవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సిపిఆర్ చేయడంతో గుండె ఆగిన వ్యక్తికి పునర్జీవనం కల్పించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి సిపిఆర్‌పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఆకస్మికంగా గుండె ఆగిపోయిన వ్యక్తిని గమనించిన వెంటనే శ్వాస కొనసాగుతున్నదా లేదా పరిశీలించాలని, వెంటనే 108కు సమాచారం ఇచ్చి సిపిఆర్ చేయాలని సూచించారు. ఇది సాధారణ పౌరులు కూడా నేర్చుకొని, అవసరమైన సమయంలో ప్రాణాలు కాపాడగలిగే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ బి.కిరణ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ లక్షీ ్మ భవానీ, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, ఎన్‌సిడి సిబ్బంది టి.రాజేశం, ఎ.మధుసూదన్ తదితరులున్నారు.

## సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో ప్రయాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో ప్రయాస్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్య నిధి పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రామగుండం సిఎంపిఎఫ్ కమిషనర్ 1 హరి పచౌరీ, కమిషనర్ 2 కె.గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 825 రివైజ్డ్ పిపిఓ ఆర్డర్స్‌ను ఆర్జీ 1 ఎస్‌ఓ టూజిఎం చంద్రశేఖర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓటూజిఎం మాట్లాడుతూ ఆర్జీ 1 ఏరియా ఉద్యోగులకు సంబంధించిన సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్ మెంట్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ 1 హరి పచౌరీ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు సంబంధించి సిఎంపిఎఫ్ సమస్యలు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఫిరోజ్ ఖాన్, గనుల సంక్షేమ అధికారులు గణేష్, శ్రీనివాస్, రవీందర్, సిఎంపిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని రంగంపల్లికి చెందిన పర్లేళ్ల లక్ష్మి తన పని నిమిత్తం ఆటోలో జెండా చౌరస్తాకు సోమవారం వెళ్లింది. ఈ క్రమంలో ఆమె తన వెంట తెచ్చిన చేతి ఆటోలో మరిచిపోయింది. ఆటో డ్రైవర్ కుంభాల ప్రభుదేవా తన ఆటోలో ప్రయాణికురాలు మర్చిపోయిన చేతి సంచిని గుర్తించి పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్ మ్మణ్ రావుకు అందించారు. దీంతో ఎస్ఐ ప్రయాణికురాలును గుర్తించి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఆటో డ్రైవర్ చేతుల మీదుగా ఆమెకు అందించారు. కాగా చేతి సంచిలో 17వేల రూపాయలు న్నాయని, పోగొట్టుకున్న సంచిని తిరిగి అప్పగించి నిజాయితీనికి చాటుకున్న ఆటో డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

## అలుపెరగని పోరాట యోధుడు గుండా మల్లేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అలుపెరగని పోరాట యోధుడు కమ్యూనిస్ట్ అగ్రనేత గుండా మల్లేష్ అని సిపిఐ నాయకులు అన్నారు. కమ్యూనిస్టు అగ్రనేత గుండా మల్లేష్ 5వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని భాస్కర్ భవన్‌లో సోమవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ ముందుగా గుండా మల్లేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గుండా మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మడికొండ ఓదెమ్మ, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కాపురి సూర్య, జిల్లా సమితి సభ్యులు మాటేటి శంకర్, టి.రమేష్ కుమార్, నాయకులు పడాల కనక రాజ్, గండి ప్రసాద్, వెంకట రెడ్డి, ప్రభుదాస్, మానాల శ్రీనివాస్, జగన్, ఆసాల నవీన్, సాయన్న తదితరులున్నారు.

## అత్యంత ప్రాధాన్యతతో అర్జీలను పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ బనావత్ వనజతో కలిసి కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్స్ పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సోమవారం కిట్ ఆర్టికల్స్ పంపిణీ చేశారు. చలి, వర్షానికి ఉన్ని దుప్పటి, వులేన్ జాకెట్, కాటన్ టీషర్ట్, రెయిన్ కోట్, స్పెషల్ పార్టీ సిబ్బంది కోసం హవర్ సాక్స్ (వాటర్ ప్రూఫ్)లను సిపి అందించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని, వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందించినట్లు సిపి తెలిపారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిపి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పాత 14వ డివిజన్ లక్ష్మిపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సోమవారం పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షి ం చారు. ఎర్రగుంట చెరువు పైన ఫార్మషన్ రోడ్డు, కొత్తగా గ్రామ పంచా యతీలోని ఇందిరమ్మ కాలనీలో కరెంట్ పోల్ పనులను ప్రారంభిం చడానికి పర్యవేక్షించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్న పల్లి గ్రామానికి చెందిన మేడిద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు గ్రామానికి చెందిన నవ చైతన్య యూత్ బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి ఓదార్చారు తమ వంతు సహాయంగా 5016 రూపాయలు నగదు ఆర్థిక సహాయం ఆందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముస్కు రామన్న, ఉపాధ్యక్షులు ముస్కు అంజయ్య, ప్రధాన కార్యదర్శి అనుముల బుచ్చయ్య, కోశాధికారి ముస్కుఅశోక్, సహాయ కార్యదర్శి ముస్కు బుచ్చయ్య, ముస్కు శ్రీనివాస్, ముస్కు కొండల్ రెడ్డి, ఆవుల రాజేశం, ముస్కు తిరుపతి, అనుముల రాజిరెడ్డి, ముస్కు అనంతరెడ్డి, ఆకారపు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ డిసిసిలో నిర్వహించిన సంగతన్ శ్రీజన్ అభియాన్‌లో పాల్గొన్న ఒడితల ప్రణవ్



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** హన్మకొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సోమవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సంగతన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసిసి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ముఖ్య అతిథిగా హజరై ఏఐసిసి కాంగ్రెస్ అధిష్టానం పార్టీ బలోపేతం క్రమశిక్షణ అంశాలపై ఆయన సుదీర్ఘమైన సూచనలు చేసారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే భవిష్యత్తు కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజాసంక్షేమం బిజెపి పార్టీ ఓట్‌చోరి లాంటి తప్పిదాలు చేస్తున్న అంశంపై ప్రజలను జాగృతం చేయడం కోసం నవజ్యోతి పట్నాయక్ అనేకమైన సలహాలు, సూచలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహారి, కెఆర్ నాగరాజు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబులతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### పేద కుటుంబానికి ప్రణవ్ ఆర్థిక చేయుత..



హుజురాబాద్ పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సోమవారం ఆర్థిక సహాయం అందించారు. పట్టణంలోని 19వ వార్డుకు చెందిన అమిరున్ మనమరాలు వివాహానికి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తిరుపతి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒక నిరుపేద మైనార్టీ కుటుంబానికి సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, సొల్లు సునీత, గోస్కుల రజిత, గాలిబు నరేష్, యండి ఇమ్రాన్‌లతో పాటు అమిరున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నాయకులను సన్మానించిన తోడేటి విద్యాసాగర్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని గౌడ సంఘం నాయకులను కమిటీ సభ్యులనుకాంగ్రెస్ పార్టీ నాయకులు తోడేటి విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు ఈ మేరకు గౌడ సంఘము అధ్యక్షులు కొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రంగు వెంకటేష్ కమిటీ సభ్యులు మునిగాల శ్రీనివాస్, మునిగాల నారాయణ,మునిగాల అంజయ్య, పులి నారాయణ, ఆకుల భూమయ్య, మునిగాల శ్రీనివాస్,బత్తిని ప్రభాకర్,మునిగాల అంజయ్య. తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మునిగాల తిరుపతన్న మునిగాల శ్రీనన్న పూదరి సత్తయ్య మానుపాటి తిరుపతి మునిగాల రవీందర్ రంగు రవి మునిగాల నర్సయ్య మునిగాల అంజయ్య మునిగిల నారాయణ మునిగాల లచ్చయ్య పాల్గొన్నారు

## ఎంపి ఈటల పై అసత్య ఆరోపణలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న వ్యక్తులపై సోమవారం బిజెపి నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిఏగా పని చేస్తున్న భోగం అజయ్, మాట్ల రాజ్ కుమార్, జవ్వాజు కుమారస్వామి, దాంసాని కుమార్, పొన్నగంటి సంపత్, ఎడ్ల రమేష్, తాళ్లపల్లి మహేష్ గౌడ్ లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేశారని, వారిపై చర్య తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల సాయిబాబా, పోతుల సంజీవ్, నల్ల సుమన్, అంకటి వాసు, తిరుపతి, సందీప్, మురాద్, శివ, రాజ్ కుమార్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**కమలాపూర్ లో...**బిజెపి కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కొండం శ్రీనివాస్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ హరికృష్ణ కు ఫిర్యాదు చేశారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల రాజ్ కుమార్ దూషిస్తూ ఆయన వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్టను దిగజార్చేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

**వీణవంక లో...**మల్కాజ్ గిరి ఎంపి, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ తో పాటు కుటుంబ సభ్యులను ఇటీవల సామాజిక మాధ్యమాల్లో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సోమవారం వీణవంక పోలీస్ స్టేషన్ లో మోటం వెంకటేష్, మేకల సమ్మిరెడ్డి, దొమ్మాటి రాజమల్లు, దాసారపు రాజు, సారయ్య, వెంకటేష్ లు ఎస్ఐ ఆవుల తిరుపతి ఫిర్యాదు అందజేశారు.

**జమ్మికుంటలో...**మల్కాజ్ గిరి ఎంపి, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ తో పాటు కుటుంబ సభ్యులను ఇటీవల సామాజిక మాధ్యమాల్లో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సోమవారం బిజెపి నేత కొమ్ము అశోక్ జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



## 16 న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రబాత వార్త

నిరుద్యోగ యువతీ యువకులకు జగిత్యాల ఉపాధి కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్యమ్మ ఒక ప్రకటనలో కోరారు,మెడ్ ప్లస్ హైదరాబాద్ సంస్థలో (70) జగిత్యాల(2)ఖాళీల భర్తీకై ఈ ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇట్టి ఉద్యోగాల భర్తీకి ఇంటర్, డిగ్రీ ,ఎంబీఏ, బిఎస్సి ( నర్సింగ్), ఏ ఎన్ ఎం, జి ఎన్ ఎం, తో పాటు ఎం పి హెచ్ డబ్ల్యు విద్యార్హతలు కలిగిన వారు పై ఉద్యోగాల ఇంటర్వ్యూకు అర్హులని, ఈనెల 16న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 218 రెండవ అంతస్తులు లో ఉదయం 10:30 నుండి జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందని ఎంప్లాయ్మెంట్ అధికారి తెలిపారు, అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన పూర్తి సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు

# చొప్పదండి వార్త

## కొండగట్టు అంజన్న హుండి ఆదాయం రూ,కోటి 8,72,591

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్ర మల్యాల మండలంలోని కొండగట్టులో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు వివిధ కానుకల రూపేనా హుండీలలో సమర్పించుకున్న ఆదాయాన్ని ఆలయ అధికారులు సోమవారం లెక్కించారు, ఈ సందర్భంగా ఆలయంలోని 12 హుండీలలో 81 రోజు వ్యవధిలో నగదు రూపేనా .. కోటి 8,72, 591 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు, అంతేకాకుండా, విదేశీ కరెన్సీ 55, తోపాటు వివిధ కానుకల రూపేనా వెండి, బంగారం సమర్పించుకున్న వస్తువులనుబ్యాగులో సీల్ చేసి హుండీలో భద్రపరిచినట్లు తెలిపారు, లెక్కింపు కార్యక్రమంలో కరీంనగర్ ఎండో మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,పరిశీలకులు రాజమోళి, కొండ గట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, పరిశీలములుదేశిని సునీల్ కుమార్, నీల చంద్రశేఖర్, గుండి హరిహరనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, తోపాటు పోలీసు ఆలియా సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు



## డిసిసి బరిలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిసిసి బరిలో ఉన్నారు ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో అధ్యక్ష పదవిని ఆశిస్తూ చొప్పదండి పట్టణంతోపాటు పలువు జిల్లా నాయకులతో కలిసి దరఖాస్తు చేసుకున్నారు కాంగ్రెస్ పార్టీకి 20 సంవత్సరాలకు పైగా అత్యున్నత సేవలు అందించారని పలువురు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ కిసాన్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మాజీ ఎంపీటీసీ ముద్దేశాన్ని రంగన్న మావురం రాములు మునిగాల సుధాకర్ గౌడ్ కట్టెకోల లక్ష్మణ్ కదారి శంకర్ గుర్రం రమేష్ గౌడ్ జి రాములు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవం

– భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి
– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవమని, ప్రతినిత్యం రాజన్న ఆలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల దృష్ట్యా 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే పట్టణంలో రోడ్డు వెడల్పు



పనులు సాగుతున్నాయని తెలిపారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు, అర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. వారి వెంట ఈఓ రమాదేవి, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఏఈఓ బ్రహ్మణగారి శ్రీనివాస్, ఉమేష్ శర్మ, ఆలయ ఇన్‌ఛార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ తదితరులున్నారు.

# కార్మికుల మహాసభను విజయవంతం చేయండి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

ప్రభాతవార్త కోనరావుపేట:

తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల 5వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక కార్మికులతో కలిసి సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. పారిశుధ్య పనులు నిత్యం చేస్తూ వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని అన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.



ఈనెల 24, 25 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలం మానాల రైతు వేదిక వద్ద ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్న రెడ్డి తో కలిసి రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం ఎక్కువ ధర ఇస్తామని నమ్మబలికే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కౌలు రైతులకు భరోసా వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని , రైతులకు ఇబ్బంది కలగకుండా నేటి నుండే కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించామని, రైతులు వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కల్లాల వద్దనే ధాన్యాన్ని ఎండబెట్టుకొని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలులో తూనికల తారుమారు, రేట్ల విషయంలో అవకతవకలు జరుగుతే వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానాల మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాలలో వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలు, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, మానాల ఫ్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుం జలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్లు జక్కు లింగన్న, జూల భూమన్న, బానోత్ గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ పిసరి భూమన్న, నాయకులు జక్కు మోహన్, జక్కు వంశీ, జక్కుల లక్ష్మీనారాయణ, ఇప్ప మహేష్, నారాయణ గౌడ్, తూమ్ రవీందర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయాన్ని రాజకీయం చేయద్దు

ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రభాతవార్త కోనరావుపేట:

రాజన్న ఆలయాన్ని రాజకీయం చేయొద్దు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా అన్నారు ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో నిన్న బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలోనే, ఆలయ అభివృద్ధికి మద్దతు తెలుపుతూ ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, "ఆలయాన్ని అభివృద్ధి చేయడమే తప్పెం ఉంది? అని ప్రశ్నించారు. భక్తులకు తాత్కాలికంగా ఇబ్బందులు ఎదురవుతున్నా, అభివృద్ధి పనులు నిలిపే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రమైన రాజన్న ఆలయంపై రాజకీయం చేయడాన్ని మానుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్ సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి నాలుక సత్యం భాస్కర్ సింగల్ వందర్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ లు లింబయ్య వెంగళ వెంకన్న అజీమ్ పాషా సదానందం తోట మల్లేశం ముదంప్రదీప్ బోయిని లింబయ్య మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారి శోభన్ తదితరులు పాల్గొన్నారు






## అభివృద్ధికి సహకరించండి

రాష్ట్ర ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం

చందుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:



బిజెపి పార్టీ నాయకులు అభివృద్ధికి సహకరించాలని, అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేస్తారనే ప్రచారంతో ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ నాయకులు. కార్యకర్తలు ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయగా ఇందుకు సోమవారం చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని విస్తరించే కార్యక్రమం జరుగుతుందని అన్ని పార్టీలను సంప్రదించి ముందుకు వెళ్తున్న ప్రభుత్వాన్ని నిందించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నాగం కుమార్, యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, అంచ రాంరెడ్డి, బోజ్జ మల్లేశం, బాణాల రవీందర్ రెడ్డి,సంటి దాసు, వట్టి మల్ల రవి, ఎగోళం శ్రీనివాస్, ఇందూరి మధు, ధర్మపురి శ్రీను వాస్, బాణాల లక్ష్మారెడ్డి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐసిడిఎస్ సీడిపిఓ సౌందర్య

చందుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త



పోషణ మాసం కార్యక్రమాలను గర్భవతులు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌందర్య అన్నారు, చందుర్తి మండలం మర్రి గడ్డ గ్రామంలో రైతు వేదికలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడి కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ రకాల పోషకాహారాలను గర్భవతులకు బాలింతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్ని గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు, గర్భవతులు,బాలికలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణంతో దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

వ్యక్తి నిర్మాణం తోనే దేశ నిర్మాణం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఆర్‌ఎస్‌ఎస్ విభాగం సహ వ్యవస్థ ప్రముఖ దావు లూరి పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానం నుండి ఉత్సవం ప్రారంభమై పట్టణంలోని పురవీధుల గుండా, రాజీవ్ రహదారి గుండా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు



పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ , కలర్ అశోక్ రావు, నాగరాజ్, సదయ్య, దినేష్, గంధం రాజేష్, రాకేష్, రామాంజనేయ చారి, నిఖిల్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో అక్కపక గణేష్,అడ్దూరి వెంకటలక్ష్మి ,చిత్తారి లక్షీ , కొయ్యల శ్రీకాంత్,తోటపల్లి భూమయ్య మరణించగా వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లె రవి సోదరుడు పుల్లె సాధయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి పరామర్శించి భరోసా కల్పించారు. బిట్టుపల్లి గ్రామానికి చెందిన కాసు అజయ్ ఇటీవలే ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నరు. గుండేటి రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఐటిమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారంప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కంకణాల లక్షి , పూదరి స్వరూప, దాసరి ఓదమ్మ, ఎర్రవెల్లి లింగా రావులు, ముత్తారంకు చెందిన పింగిలి మాణిక్యమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాడి రవీందర్రావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, నాయకులు ఇల్లెందుల అశోక్, చల్ల సమ్మయ్య, అలువోజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల యువతి పాస్‌పోర్ట్, నగదు గల్లంతు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన మడుపు అనుపమ అక్టోబర్ 10న ఓదెల గ్రామం నుండి పొత్కపల్లి గ్రామానికి వెళ్తుండగా బ్యాగ్ క్రింద పడిపోయింది ఆ బ్యాగులో పాస్‌పోర్ట్ (నంబర్: కె3610354) తో పాటు కొంత నగదు ఉన్నాయని, అది కనిపించడం లేదని ఆమె తెలిపింది ఎవరికైనా ఆ బ్యాగ్ లేదా పాస్‌పోర్ట్ దొరికినట్లయితే 8686910180 నంబర్‌కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

## బ్యాంకు అధికారులు సహకరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కమిషనర్ అరుణ

.స్వశక్తి సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బ్యాంకు అధికారులు సహకరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పట్టణ స్థాయి బ్యాంకు అధికారుల కమిటీ (టిఎల్‌బిసి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ, వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాలను మొదటి , రెండవ ,మూడవ విడతలు సకాలంలో మంజూరు చేయాలని కోరారు. లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడంతో పాటు ఋణ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుకూలంగా ఉండడానికై బ్యాంకులో లబ్ధిదారుల డాక్యుమెంట్లు కూడా సకాలంలో సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా టి ఎంసి మోనిక , బ్యాంకు అధికారులు శ్రావణ్ కుమార్ , ఎన్. కిషన్‌రెడ్డి , నిషాని ఝా , విష్ణు కుమార్ , డి. వ్నెకటి , యేగ్నోకర్ , నరేష్ , ఎం ఎస్ రాజ్, లవ్ కుమార్, స్వాతి, జి, భీమేష్ , సి ఓ లు ఊర్మిళ , ప్రియ దర్శిని , శమంత , ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న జాబ్ మేళా నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16న గురువారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 16న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌తో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8247656356, 72079 17714, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని తెలిపారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:





సిఐటియు అనుబంధ తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నికయ్యింది. యూనియన్ మండల 4వ మహాసభలు ఈ నెల 10న మండల కేంద్రంలోని పాత ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా మామిడిపల్లి తిరుపతి, మండల అధ్యక్షులుగా డి.కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా జంగపల్లి నరేష్, కోశాధికారిగా బి.అశోక్, ఉపాధ్యక్షులుగా ఎండి.ముస్తాఫా, సిలువెరి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మల్లారపు మల్లేష్, దుర్శెట్టి రాజేశం, కమిటీ సభ్యులుగా ఎస్.శ్రీకాంత్, బాలరాజు, గుండేటి ప్రభాకర్, నరసయ్య, నీలి స్వప్న, కండి శంకరమ్మ, కొత్త శ్రీధర్, బుర్ర రమేష్, కోట అరవింద్, ఇజ్రాయిల్, మోండేద్దుల శ్రీనివాస్, సంపత్, ప్రణయ్, నరేష్‌లను ఎన్నుకున్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి మంథని పట్టణంలోని శివకిరణ్ గార్డెన్ లో సువర్ణ మహేందర్ సూర్యకళ కూతురు, మారుపాక రమేష్ జ్యోతి కుమారుడు శ్రవణ్ కుమార్ భార్గవి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రానికి ప్రారంభించిన మంత్రి

మంథని ప్రభాతవార్త:



పట్టణంలో డ్యూటీ లంజా ఏర్పాటు చేసిన గణేష్ మీ సేవ కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. స్థానిక గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు గణేష్ కొమురోజు సురేష్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, విద్యుత్ సలహా మండలి సభ్యులు శశి భూషణ్ కాచే తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఎడ్ల మల్లయ్య కుమారుడు ఎడ్ల అజయ్ మరణించారు. మంత్రి శ్రీధర్‌బాబు అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల మైనార్టీ అధ్యక్షులు వాజిద్ పాషా, సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# డిజిటల్ లిటరసీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోనిరాయికల్,పెగడపల్లి, కోడిమ్యాల,గొల్లపల్లి మండలాల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులకు జరుగుతున్న మూడు రోజుల డిజిటల్ లిటరసీ పై జరుగుతున్న వృత్యంతర శిక్షణ లో బాగంగా మొదటి రోజుశిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా విద్యాధికారి కె రాము మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా వస్తున్న మార్పులకు మారలసిన అవసరమున్నదని, అందుకే విద్యార్థులను సాంకేతికతను అలవర్చుటకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ లిటరసీ కార్యక్రమం వల్ల విద్యార్థులు చిన్నప్పుడే కోడింగ్ ,ప్రోగ్రామింగ్ లో ప్రాథమిక అభ్యసనం తో నైపుణ్యం అలవడి వారు ఉన్నత విద్యలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది కావున ఉపాధ్యాయులు ఈ శిక్షణను ఉప యోగించుకొని విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించడంలో భాగస్వా ములు కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు, ఎ ఎం ఓ కొక్కుల రాజేష్ మాట్లాడుతూ శిక్షణను ఉపయోగించుకొని నైపుణ్యం పెంచుకో వాలని,శిక్షణ కొరకు అవకాశం ఇచ్చిన ఈషా పాఠశాల యాజమాన్యం కంది కైలాసం కి కృతజ్ఞతలు తెలిపారు, కైలాసం మాట్లాడుతూ తను ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసిన సందర్భం తెలుపుతూ ఇప్పుడు ఉపాధ్యాయులు



చాలా అదృష్టవంతులని ఇలాంటి శిక్షణ లు ఉపయోగించుకోవాలని , వచ్చే మార్పుల కు అనుగుణంగా ఉపాధ్యాయులు అప్డేట్ కావాలని తెలియజేశారు,శిక్షణ కోఆర్డినేటర్ మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య పట్ల ఆసక్తి ని కలిగించేవిదంగా ఉన్నదని ,భవిష్యత్తులో మంచి సాఫ్ట్ వేర్ నిపులను తయారు కాగలరని అందుకే ఉపాధ్యాయులు ఈ శిక్షణ ఉపయోగించుకొని విద్యార్థులకు కోడింగ్,ప్రోగ్రామింగ్ నేర్పాలని , శిక్షణ కేంద్రానికి వేదికను అందించిన ఈషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ పాఠశాల కరెస్పాండెంట్ కంది కైలాసంకి కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, రిసోర్స్ పర్సన్లు అశోక్, రజితలు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీ రద్దు

పార్టీ లైన్ దాటితే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదు

ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు

సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడి



***జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:***పార్టీ హైకమాండ్ ఆదేశాలతో జగిత్యాల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీని రద్దు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సోమవారం ప్రకటించారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్ యాసర్ అర్ఫత్ సూచనల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ జగిత్యాలలో పర్యటించారు. జగిత్యాల పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకొని, ఎంఐఎం పార్టీ అధిష్టానానికి ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. పార్టీ హైకమాండ్ ఆదేశాలతో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ కమిటీనీ రద్దు చేసినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తే సహించేది లేదని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతటి వారైనా పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలి తప్ప, పార్టీ పదవిని అడ్డుపెట్టుకొని, దిగజారుడు రాజకీయాలకు పాల్పడితే, ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఊరుకునేది లేదన్నారు. పార్టీ కంటే వ్యక్తులు గొప్పవాళ్లు కాదని, పార్టీ అధినేత నిర్ణయమే శిరోధార్యం అని, పార్టీయే సుప్రీం అని గులాం అహ్మద్ తేల్చి చెప్పారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేసే వారికి అధిష్టానం దృష్టిలో, ప్రజల దృష్టిలో మంచి సుస్థిర స్థానం ఉంటుందన్నారు. పార్టీని అస్థిరపరిచి ప్రజల్లో చులకన అయ్యే వ్యక్తులకు ఎంఐఎం పార్టీలో ఎప్పుడు స్థానం ఉండబోదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎంఐఎం పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు జగిత్యాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందన్నారు. సభ్యత్వ నమోదులో ఎన్నికైన వార్డు కమిటీల అధ్యక్షుల ద్వారా నూతన పట్టణ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీలతో ఎంఐఎం పార్టీ పొత్తు ఉండబోదని ఇదివరకే తమ అధినేత ప్రకటన చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం మాజీ ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దీన్, యూత్ నాయకుడు సుమేర్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మెట్పల్లి అధ్యక్షుడు మహమ్మద్ అ ఖిల్, జగిత్యాల నాయకులు హాఫిజ్ అసద్, ఆమెర్, ఇలియాజ్, నౌమాన్, రెహాన్, వాజిద్, ఫయాజ్ అలీ, ఇక్రామ్, తౌసిఫ్, ఆయన్, సోహైల్, కోరుట్ల నాయకులు వాజిద్, రహీమ్, హాఫీజ్ ఖురేషి, మెట్ పల్లి నాయకులు ఛాన్, ఘనీ రహ్మాన్, హుస్సేన్, అసిఫ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

పోషణ మాసం కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, సిడిపిఓ వీరలక్ష్మి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు, కొడిమ్యాల, పూడూర్ సెక్టార్ల అంగన్వాడి టీచర్ల ఆధ్వ ర్యంలో గురువారం రోజున మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూప సిడిపిఓ వీరలక్షి ్మ లు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించబడే బాలామృతం ఆహార పదార్థాలు ఆరోగ్యవంతమైనవని ప్రతి గర్భిణీ బాలింతలు తప్పని సరిగా పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. సిడిపిఓ వీరలక్షి ్మ మాట్లాడుతూ గర్భస్థ శిశువు ఎదుగుదలకు ప్రోటీన్లతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన శిశువు ఎదుగుదలతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే బాలామృతం, పాలు, గుడ్లు, ప్రోటీన్లతో కూడిన ఆహారం, ఆకుకూరలు తీసుకోవడం ఆరోగ్యదాయకమని సూచించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లు తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను పరిశీలించి వారిని అభినందించారు. అదేవిధంగా గర్భవతులకు శ్రీమంత కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ అరవింద, ఎంఈఓ శ్రీనివాస్, ఏపీఎం మల్లేశం, పూడూరు సెక్టార్ సూపర్వైజర్ సుధారాణి, కొడిమ్యాల సూపర్వైజర్ ఉమా, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

మండల విద్యాధికారి వినయ్ కుమార్

చందుర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ క్యాంప్ ను మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. చందుర్తిలో 14 వ తేదీ మంగళవారం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంప్ లో ఆధార్ అప్డేట్ చేయడం, నూతన ఆధార్ కార్డు నమోదు, ఆధార్ కార్డులో పేరు మార్చుట, వేలిముద్రలు మార్చటం, మొబైల్ నెంబర్ మార్చుట, అడ్రస్ మార్చుట, పుట్టిన తేదీ మార్చుట, ఆధార్ నెంబర్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం, ఆధార్ కార్డుకు పాన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు అనుసంధానం చేయుట వంటి అన్ని అవకాశాలు ఉన్నాయని,ఈ ఆధార్ క్యాంపు సనుగుల ప్రాథమిక పాఠశాలలో ఇప్పటికే కొనసాగుతుందని, మంగళ వారం నుండి చందుర్తి ప్రాథమిక పాఠశాలలో మరో క్యాంపు మొదలవుతుందని తెలిపారు.మండలం లోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ చేసుకునేందుకు, ఆధార్ కార్డు లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు తీసుకునేందుకు ఇదొక మంచి అవకాశమన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పిలుపునిచ్చారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా పిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:




రాష్ట్ర నాయకులు పీఎస్ఆర్ పొనుగోటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పి ఎస్ ఆర్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని అభిమానులు పలువురు పేదలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది అలాగే పలుచోట్ల పేదలకు నిత్యవసర సరుకులు అందించి, అభిమానులు తమ గొప్ప మనసును చాటుకున్నారు,కాగా పీ ఎస్ ఆర్ జన్మ దినం సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న అభిమానులకు జన్మదినం జరుపుకుంటున్న పీ ఎస్ ఆర్ కు ప్రజల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## అక్కపెల్లి రాజేశ్వర స్వామి ఆలయంలో మంత్రి లక్ష్మణ్‌కుమార్ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్ర సమీపంలో గల శ్రీ అక్క పెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ సోమవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవస్థానం పూజారి ప్రవీణ్ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించగా లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అలాగే ధర్మపురి క్షేత్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు చే నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అక్షర పాఠశాల విద్యార్థి

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ ఆటలలో,అండర్ 14 బాలుర విభాగంలో మండలంలోని రాజారాంపల్లి లోని అక్షర పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న గాలి పెల్లి నాని తండ్రి రాయ లింగయ్య ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది అలాగే మంగళవారం పెద్ద పెల్లి లో జరగబోవు ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపికకు వెళ్లడం జరుగుతుంది అని కాగా తమ పాఠశాల విద్యార్థి జిల్లాస్థాయిలోఎంపికైనందుకు పాఠశాల యాజమాన్యం,ఆశీరెడ్డి, అనంతరెడ్డి, పి ఈ టి వసంత హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు,

# సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని



పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ మట్టి దందా

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు మండలంలో మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అక్రమంగా మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో అక్రమంగా ఎర్రమట్టిని నిలువ చేసి, కొందరు దుండగులు దర్జాగా వ్యాపారం చేసుకుంటూ లక్షలాది రూపాయలను దండుకుంటున్నారు. చెంజర్ల గ్రామానికి చెందిన కొందరు మట్టి వ్యాపారులు తిమ్మాపూర్ మండలం పోలంపల్లి నుండి అక్రమంగా మట్టిని తవ్వకాలు చేపట్టి గంగిపల్లి, చెంజర్ల గ్రామాలలో నిలువలు చేపట్టి, ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని అధిక ధరలకు మట్టిని వ్యాపారం చేపడుతు న్నారు. మండలంలో మట్టి వ్యాపారం జోరుగా సాగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారి చూసి చూడనట్టుగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి అక్రమ మట్టి వ్యాపారాన్ని అడ్డుకోవాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మోసం చేసినా వారి ఆస్తులు జప్తి చేయాలి

జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:



దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్ద నష్టంబాధితు లను విదేశీ టూర్ లు అంటూ మోసాలు చేశారు పోలీసులు నిర్వహణపై కేసులు నమోదు చేయడం అభినందనీయం పెట్టుబడి పెట్టిన అమాయకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారుక్రొప్టోలో లోతుగా విచారణ సే పట్టి అసలైన నిర్వహులను అరెస్టు చేయాలిమాజీ మంత్రి జీవన్ రెడ్డిక్రిప్టో లో డమ్మీ యాపులలో పెట్టుబడులు పెట్టించుకుని మోసం చేసిన నిర్వాహకుల ఆస్తులను జప్తు చేసి బాధితులకు డబ్బులు అందజేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయక ప్రజలు మోసపోతున్నారు అన్నారుఫేక్ యాప్ ల ద్వారా అధిక లాభాపేక్షను ఎర చూపి, గ్రామీణ ప్రజలతో పాటు వివిధ హోదాల్లో ఉన్నవారు సైతం మెట్ ఫండ్, యు బిట్ లలో చైన్ విధానంలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు అన్నారుపెట్టుబడి దారులకు విదేశీ టూర్లు, లక్సరీ వసతుల పేరిట అమాయక ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు అన్నారుగతంలో ఫైనాన్స్ కంపెనీలు రెగ్యులేటరీ లేదు..ప్రస్తుతం క్రిప్టో కరెన్సీ పేరిట నకిలీ యాప్లు, వెబ్సైట్లు విస్తరించాయి అన్నారు ఆర్ బి ఐ అనుమతులు లేకుండా చేపట్టే ఏ ఆర్థిక కార్యక్రమాలు అయినా చట్ట విరుద్ధమే అన్నారు కేవలం జగిత్యాల జిల్లా లోనే సుమారు 1000 కోట్లు మోసపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి అన్నారుపెట్టుబడులు పెట్టిన వారికి ఏవిధమైన రశీదులు లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు ఇది ఎంత వరకు సమంజసం అన్నారుక్షణాల వ్యవధిలో యాప్ లు తొలగిస్తూ ఆధారాలు లేకుండా చేస్తున్నారు. అన్నారుజగిత్యాల పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేయడం అభినందించదగ్గ విషయం. అన్నారునకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోయిన వారు పోలీసుల దృష్టికి వచ్చేది ఒక్క శాతం కూడా లేదు.. ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, జూదం అరికట్టేందుకు చర్యలు చేపడుతోంది ఉన్నారుచట్ట పరమైన చర్యలు తీసుకోవడం తో పాటు, రికవరీ అవుతుందో లేదో అని భయపడి కేసు పెట్టేందుకు ముందుకు రావడం లేదు. అన్నారునకిలీ యాప్ లలో అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించిన వారి ఆస్తులు జప్తు చేయాలి అన్నారుపోలీసులు కేసులు నమోదు చేయడంతోపాటు రికవరీ చేస్తామనే విశ్వాసం బాధితుల్లో కల్పిస్తేనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తారు. అన్నారురియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు తగ్గిపోయి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది అన్నారుఆర్ బి ఐ అనుమతులు లేకుండానిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలుదేశ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. అన్నారుదేశ రక్షణ తో పాటు ఆర్థిక వ్యవస్థ రక్షణ కూడా ప్రధానం. అన్నారురాష్ట్ర పరిధిలో ఏ మేరకు నిలుపుదల చేస్తాం.. అని పరిశీలించి ఆర్థిక మోసాలు అరికట్టేలా చర్యలు చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అన్నారుకేంద్ర హోమ్ శాఖ, ఆర్థిక శాఖ సైతం నకిలీ యాప్ లు, వెబ్సైట్ లలో పెట్టుబడులను అరికట్టేలా చొరవ తీసుకోవాల నీ పేర్కొన్నారునకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోవడం జగిత్యాల జిల్లాకే పరిమితం కాలేదు. బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు అన్నారుపోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని, ఆర్థిక నేరాలు చేసిన వారి ఆస్తులు జప్తు చేయాలి అన్నారు పోలీసులు సుమోటోగా విచారణ చేపట్టాలి చేపట్టాలన్నారురాష్ట్ర స్థాయిలో పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఆర్థిక నేరాల వ్యవహారాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్న. అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పలాస నందయ్య, బండ శంకర్ దుర్గయ్య చలిగల్ రాజేందర్, గుడ్డోర మొగిలి మనసూర్ చాంద్ పాషా, సోమిరెడ్డి మహిపాల్ తదితరు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలకు
# సత్వర పరిష్కార మార్గం చూపాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూనిసెఫ్ కార్యక్రమాలపై సమీక్ష

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



యూనిసెఫ్ సహకారంతో రానున్న రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశమయ్యారు. ఈనెల 15న గల గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధం మెరుగుపరచడం వంటి విషయాలపై ప్రతినిధులతో చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలన్నారు. సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ ఆర్లికట్టి వెంకటేష్, కన్సల్టెంట్ ఫణీంద్ర, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయ కర్తలు వేణు, రమేష్ పాల్గొన్నారు.

## జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు
# త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలలలోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు. జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహశీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.